మహబూబ్‌నగర్



వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల్ / నారాయణపేట

## లెక్కింపు కేంద్రంలో పూర్తి స్థాయి ఏర్పాట్లు చేయాలి

■ గద్వాల జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్



కౌంటింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ సంతోష్, అధికారులు

**గద్వాల ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** మున్సిపల్ ఎన్నికల బ్యాలెట్ పేపర్ల లెక్కింపుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు సమగ్రంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ అధికారులను ఆదేశించారు.ఆలంపూర్ మున్సిపాలిటీలో జరుగనున్న ఎన్నికల సందర్భంగా పోలింగ్ సామాగ్రి పంపిణీ, రిసెప్షన్ కేంద్రం,స్ట్రాంగ్ రూమ్,లెక్కింపు కేంద్రాలుగా అలంపూర్ లో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఎంపిక చేశారు.ఈ నేపథ్యంలో బుధవారం జిల్లా కలెక్టర్ అక్కడి ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,పోలింగ్ సామాగ్రి పంపిణీ ప్రక్రియ సజావుగా సాగేందుకు వార్డు వారీగా తగిన సంఖ్యలో కౌంటర్లు ఏర్పాటు చేయాలని సూచించారు.పోలింగ్ విధుల్లో పాల్గొనే అధికారులు, సిబ్బందికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన వసతులు అందుబాటులో ఉంచాలని తెలిపారు.పోలింగ్ ముగిసిన అనంతరం బ్యాలెట్ బాక్సులను భద్రంగా నిల్వ చేసే స్ట్రాంగ్ రూమ్‌లో భద్రతా చర్యలను పకడ్బందీగా అమలు చేయాలని అధికారులకు సూచనలు చేశారు. లెక్కింపు నిర్వహించనున్న హాళ్లను పరిశీలించిన కలెక్టర్, వార్డు వారీగా రిటర్నింగ్ అధికారుల ఆధ్వర్యంలోలెక్కింపు జరగాలని ఆదేశించారు. కౌంటింగ్ హాళ్లలో టేబుల్స్ ,సూపర్వైజర్లు,ఇతర సిబ్బంది నియామకంలో ఎలాంటి తప్పిదాలు జరగకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, జెడ్పి డిప్యూటీ సీఈవో నాగేంద్రం, ఇరిగేషన్ ఎస్ఈ రహీముద్దీన్, తహసీల్దార్ మంజుల, మున్సిపల్ కమిషనర్ శంకర్ ఈఈ శ్రీనివాసరావు, తదితర అధికారులు పాల్గొన్నారు.

## అర్హత లేని వైద్యులు స్కానింగ్ చేస్తే చర్యలు తప్పవు

■ నారాయణ పేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

**నారాయణ పేట, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:** జిల్లాలో అర్హత లేని వైద్యులు స్కానింగ్ నిర్వహిస్తే పీసీపీ ఎన్‌డీటీ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఎస్పీ డా. వినీత్ కుమార్ హెచ్చరించారు. ఆమె అధ్యక్షతన జిల్లా స్థాయి అప్రోప్రియేట్ అథారిటీ కమిటీ సమీక్ష సమావేశం జరిగింది. జిల్లాలోని అన్ని స్కానింగ్ సెంటర్ల పనితీరును సమీక్షించారు. ప్రతి కేంద్రాన్ని సందర్శించి రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు ఆదేశించారు. అర్హత లేని డాక్టర్లు స్కానింగ్ చేయరాదని, చేస్తే జైలు శిక్ష తప్పదని స్పష్టం చేశారు తక్కువ లింగ నిష్పత్తి ఉన్న మండలాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. 0-6 ఏళ్ల పిల్లల లింగ నిష్పత్తి పెంపు కోసం చర్యలు తీసుకోవాలని అన్నారు. గత సంవత్సరాలతో పోలిస్తే నిష్పత్తి తగ్గడంపైకారణాలు విశ్లేషించాలని తెలిపారు. రెండోసారి స్కానింగ్ తర్వాత రాకపోయే గర్భిణీలను గుర్తించి పర్యవేక్షించాలని ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మండలాల వారీగా లింగ నిష్పత్తి వివరాలు వెల్లడించారు.ప్రభుత్వ,ప్రైవేట్ ఆస్పత్రుల తనిఖీలు కొనసాగుతున్నాయని తెలిపారు. 2024-25లో 955/1000గా ఉన్న నిష్పత్తి 2025-26లో927/1000కు తగ్గిందని వెల్లడించారు. ఎక్కువగా గర్భస్రావాలుజరిగే ఆస్పత్రులపై ప్రత్యేక నిఘా అవసరమని సూచించారు. సమావేశంలో డీఎస్పీ నల్లపు లింగయ్య, ఐఎంఏ అధ్యక్షుడు మల్లికార్జున్, సీఐ శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచారంలో చట్ట ఉల్లంఘనలు జరిగితే కఠిన చర్యలు తప్పవు : జిల్లా ఎస్పీ

**గద్వాల, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల్ జిల్లాలో మున్సిపల్ ఎన్నికల ప్రచారం ప్రారంభమైన నేపథ్యంలో, ఎన్నికల ప్రక్రియను పూర్తిగా శాంతియుతంగా, ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం నిర్వహించాలని జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు స్పష్టం చేశారు.ఎన్నికల సమయంలో అమలులో ఉన్న మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ను ఉల్లంఘించిన వారిపై ఎలాంటి మినహాయింపులు లేకుండా కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనుమతి లేకుండా సభలు, ర్యాలీలు, రోడ్ షోలు, ఫ్లెక్సీలు, బ్యానర్లు ఏర్పాటు చేయడం, లౌడ్‌స్పీకర్లను నిబంధనలకు విరుద్ధంగా వినియోగించడం నేరమని తెలిపారు. ప్రజలను రెచ్చగొట్టే ప్రసంగాలు,కుల,మత, వర్గ విభేదాలు సృష్టించే వ్యాఖ్యలు, తప్పుడు సమాచారం ప్రచారం చేసే వారిపై కేసులు నమోదు చేసి, అరెస్టులు కూడా చేయబడతాయని ఎస్పీ తేల్చిచెప్పారు. సోషల్ మీడియా వేదికగాజరుగుతున్న ఎన్నికలనిబంధనల ఉల్లంఘనలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.జిల్లా వ్యాప్తంగా పోలీస్ బందోబస్తును భారీగాపెంచామని,సమస్యాత్మక ప్రాంతాల్లో అదనపు బలగాలను మోహరించామని తెలిపారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే ఎలాంటి ప్రయత్నాలను సహించబోమని ఎస్పీ హెచ్చరించారు.

## మరో 8 ఏళ్లు కాంగ్రెస్ పార్టీనే అధికారంలో ఉంటుంది

● వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి4 ప్రభాతవార్త:** రానున్న మరో ఎనిమిది సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీనే అధికారంలో ఉంటుందని నిరుపేదలందరికీ సంక్షేమ ఫలాలు అందించే కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నట్లు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం ఉదయం వనపర్తి పట్టణంలోని 33,24 వార్డులలో మార్నింగ్‌వాక్ చేపట్టి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించి 33 వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీలో ఉన్న మాధవి ఎస్ఎల్ఎన్ రమేష్‌ని, అదేవిధంగా 24వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీలో ఉన్న జయమ్మ శ్రీనివాసులును మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చిన రెండుసంవత్సరాలలోనే నిరుపేదలకు ఐదు లక్షల రూపాయల వ్యయంతో నిర్మించే ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, సన్న బియ్యం,ఉచితవిద్యుత్తు,మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఇలాంటి అనేకసంక్షేమ పథకాలు చేపడుతూనే ఇప్పటికీ వనపర్తి పట్టణంలో రూ.50కోట్లతో సిసి రోడ్ల నిర్మాణం,రూ.23 కోట్లతో పాలిటెక్నిక్ విద్యార్థులకు వసతి గృహాల నిర్మాణం, రాజభవన పునరుద్ధరణ, గల్లీలలో ఐమాస్ట్‌లైట్లుఏర్పాటు లాంటి ఎన్నో అభివృద్ధి పనులు చేశామని అన్నారు.



మాట్లాడుతున్న బిజెపి జాతీయ అధ్యక్షుడు నితిన నబిన సిన్హా

# హామీల అమలులో విఫలం

- కాంగ్రెస్ కమిషన్ల ప్రభుత్వం
- మైనార్టీ ఓట్ల కోసం వారి ఆరాటం
- సనాతన ధర్మంపై దాడిని సహించం
- తెలంగాణకు మూడు హై స్పీడ్ రైల్ కారిడార్లు
- బిజెపి జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ సిన్హా
- మున్సిపాలిటీలో బిజెపి జెండా ఎగరేద్దాం : ఎంపీ డీకే అరుణ
- పాలమూరులో విజయసంకల్ప సమ్మేళనం

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి4 ప్రభాతవార్త:** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క హామీని సక్రమంగా అమలు చేయలేదని, హామీల పేరుతో అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ మోసం చేసిందని బిజెపి జాతీయ అధ్యక్షుడు నితిన్ నవీన్ సిన్హా ఆరోపించారు.మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఎంవిఎస్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన బీజేపీ విజయ సంకల్ప సమ్మేళనంలో ఆయన ప్రసంగించారు. పద్మ అవార్డుల్లో తెలంగాణకు తగిన ప్రాధాన్యత దక్కిందన్నారు. తెలంగాణలో రాజకీయాలు కొత్త మల్పులు తిరుగుతున్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి కేవలం కొన్ని వర్గాలకు మాత్రమే ప్రాధాన్యత ఇస్తున్నారని పేర్కొన్నారు. ముస్లిం అంటే కాంగ్రెస్ అనే విధంగా వ్యవహారిస్తున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం మైనార్టీలకే ప్రాధాన్యత ఇస్తుందని, ఎస్సీ ఎస్టీ బీసీలకు ప్రాధాన్యతలో నిధులను తగ్గిస్తుందని ఆరోపించారు. వక్ఫ్‌బోర్డులో జరుగుతున్న అక్రమాలను తొలగించడానికి బిజెపి ప్రభుత్వం ప్రత్యేక చట్టాన్ని తీసుకొస్తే కాంగ్రెస్ పార్టీ ఏ విధంగా అడ్డుకుందో ప్రజలకు తెలుసు అన్నారు. ఈ చట్టం ద్వారా రాష్ట్రంలో సుమారు 75 వేల ఎకరాల వేలకోట్ల విలువ చేసే భూమిని వేల కోట్ల విలువ చేసే సంపదను కాపాడగలిగిందని ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకోవాలని ప్రజలకు విన్నవించారు. రాష్ట్రంలో చాలా చోట్ల హిందూ దేవాలయాలపై దాడులు జరుగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం నోరు మెదపడం లేదని పేర్కొన్నారు. చండీగఢలో జరిగిన దాడి, ముత్యాలమ్మ ఆల యంలో జరిగిన విధ్వంసం,గాంధీనగర్ దేవాలయం అపవిత్రం చేయడం కానీ ఇలాంటి ఎన్నో దాడులు జరుగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం పట్టించుకోకుండా వ్యవహారిస్తుందని విమర్శించారు. హిందూ సనాతన ధర్మంపై ఎంత పెద్ద ఎత్తున దాడి జరుగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని,ఈ విషయాన్ని తెలంగాణలోని ప్రతి ఒక్క పౌరుడు ఆలోచన కోరారు. సనాతన ధర్మము భారతదేశానికి ఆత్మలాంటిదని అలాంటి సనాతన ధర్మంపైదాడి జరుగుతుంటే చూస్తూ ఊరుకోమని కాంగ్రెస్ ప్రభుత్వానికి హిందూ వాదులు సనాతన ధర్మాన్ని పాటించేవారు తగిన బుద్ధి చెప్పాలని, సనాతన ధర్మంపై దాడి చేస్తే సహించేది లేదని తేల్చి చెప్పారు. మహిళలకు దేశవ్యాప్తంగా సమాన అవకాశాలు కల్పించాలని సదుద్దేశంతోనే నారీశక్తి పేరుతో అనేకపథకాలు ప్రారంభించిందని, అయితే కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఎన్నికల ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని విమర్శించారు. కళ్యాణ లక్ష్మి పేరుతో తులం బంగారం, యువతులకు స్కూటీ, మహిళలకు 2500 లాంటి పథకాలు అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో తెలంగాణను 10 ఏళ్ల పాటు పాలించిన బి ఆర్ ఎస్ కూడా ఇదే చేసిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంమహిళలకు చేస్తున్న అన్యాయాన్ని ప్రతీ కార్యకర్త ప్రజల్లోకి తీసుకెళ్లాలని, క్షేత్రస్థాయిలో కేంద్ర ప్రభుత్వం మహిళలకు అమలు చేస్తున్న పథకాలను వివరించి గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అర్థమయ్యేలా చెప్పాలని పిలుపునిచ్చారు.మహిళలే కాదు రైతులు, ఎస్సీ ఎస్టీ, బిసి, బడుగు బలహీన వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఏవిధంగా మోసం చేస్తుందో ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. రైతు భరోసా పేరుతో రూ.10000 ఇస్తామని చెప్పి ఇప్పటివరకు ఇవ్వలేదని, రుణమాఫీ అని అది కూడా సక్రమంగా చేయలేదని, భూమి లేని వ్యవసాయ కూలీలకు ఏడాదికి రూ.12,000 చొప్పున ఇస్తామని ఇలాంటి ఎన్నో వందలాదిగా వాగ్దానాలు చేసిఅన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు.కమిషన్ల ప్రభుత్వానికి ముగింపు పలకాల్సిన అవసరం ఏర్పడిందని పేర్కొన్నారు.ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ కేటాయింపులు జరిపిందని, గతంలో ఎన్నడూ లేని విధంగా రైల్వే శాఖకు రూ.5454 కోట్లు కేటాయించిందన్నారు. దేశంలో మొత్తంలో ఏడు హై స్పీడ్ రైల్వే కారిడార్లను ఏర్పాటు చేయగా అందులో తెలంగాణకే మూడు కేటాయించడం తో తెలంగాణపై తనకున్న అభిమానాన్ని చాటుకున్నారని స్పష్టం చేశారు. దీంతోపాటు నిజామాబాద్‌లో జాతీయ పసుపు బోర్డు,మెగా టెక్స్‌టైల్, హైదరాబాద్ నాగపూర్ కారిడార్, హైదరాబాద్ టు వరంగల్ రెండు ఇండస్ట్రియల్ కారిడార్ల ఏర్పాటు చేస్తుందన్నారు. ఇంత పెద్ద మొత్తంలో అభివృద్ధి చేస్తున్న కేంద్ర ప్రభుత్వానికి బిజెపికి తెలంగాణ ప్రజలు అండగా నిలవాలని కోరారు. యూరోపియన్ దేశాలతో భారత ప్రభుత్వం అత్యంత సాన్నిహిత సంబంధాలు కొనసాగుతూ దేశాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తుందని, అమెరికా సైతం అత్యధికంగా ఆంక్షలు విధించినప్పటికి ఇవాళ భారతదేశానికి తలకి టారీఫ్ 18 శాతానికి తగ్గించిన్దంటే దాని వెనక మోడీ చేసిన కృషి ఎంతో ఉందన్నారు. 2023లో తెలంగాణలో బిజెపికి 30శాతం ఓట్లు వస్తే ఇపుడు అది 50శాతానికి పెరిగేలా ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని కోరారు. పార్లమెంట్ ఎన్నికల అనంతరం దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా బీజేపీ తన ఆధిక్యతను చాటుకుందని తెలిపారు. ఇప్పుడు జరుగుతున్న మున్సిపల్ ఎన్నికలు కేవలం ఓట్ల కోసమో పార్టీ కోసమో కాదని తెలంగాణ ఆత్మగౌరవం, భవిష్యత్తు కోసం జరిగే ఎన్నికలని, తెలంగాణలో బిజెపి ప్రభుత్వానికి మద్దతు పలకాలని పిలుపునిచ్చారు.



బిజెపి జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ సిన్హాకు గోమాత మెమెంటో అందజేస్తున్న ఎంపి డికె అరుణ

### కాంగ్రెస్ మత రాజకీయాలు : బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు

తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మత రాజకీయాలు చేస్తున్నారని బిజెపి ప్రభుత్వం మత రాజకీయాలు చేయడం అవసరం లేదని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామ్ చందర్ రావు స్పష్టం చేశారు. ఇటీవల జరిగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అంటేనే ముస్లిం అంటేనే కాంగ్రెస్ అని అన్నది సీఎం కాదా అని ప్రశ్నించారు. ఈరోజు రాష్ట్రంలో దేవాలయాలను -మిగతా4లో..

## ఖర్చులపై కన్ను

### ప్రతి పైసనూ లెక్కించనున్న అధికారులు




**వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :** మున్సిపల్ ఎన్నికల్లో పోటీకి అభ్యర్థులు దాఖలు చేసిన నామినేషన్లపై అభ్యంతరాల పరిశీలన,పరిష్కారం ఉపసంహరణల ప్రక్రియ పూర్తి కావడంతో ఎవరు బరిలో ఉన్నారన్నది ప్రకటించారు. పోలింగ్ ఈనెల 11న జరుగనుండగా మంగళవారం నుంచి ఎన్నికల ప్రచారంపై అభ్యర్థులు చేసే ఖర్చు లెక్కింపు అధికారికంగా అమలులోకి వస్తుంది. ఎన్నికల ఖర్చును నిశితంగా తనఖీ చేస్తారన్న విషయాన్ని ప్రతీ అభ్యర్థి గుర్తుంచుకోవాలని అధికారులు సూచించారు. ఖర్చు రిజిస్టర్ను నిర్వహిస్తున్నారా? ప్రతీ ఖర్చుకు బిల్ లేదా రశీదు ఉందా? ఖర్చు పరిమితి దాటిందా? పార్టీ చేసిన ఖర్చు మీ ఖర్చులో చూపించారా?, సోషల్ మీడియా ఖర్చు చేపించారా? ప్రచారానికి ఎన్ని వాహనాలు వాడుతున్నారు? అనుమతి తీసుకున్నారా? వాహనాలపై ఫ్లెక్సీలు అనుమతి మేరకే ఉన్నాయా? ర్యాలీలు,రోడ్‌షోలకు అనుమతి తీసుకున్నారా? తదితర వాటిని తనిఖీ చేస్తారు. కనుక మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఎన్నికల ప్రచారం సందర్భంగా ఎన్నికల సంఘం నిర్దేశించిన నియమ నిబంధనలను తూ.చ. తప్పక పాటించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఎన్నికల ప్రచారానికి గడువు వారం రోజులే ఉండడంతో బరిలో నిలిచన అభ్యర్థులు హైరానా పడుతున్నారు. మరోవైపు అభ్యర్థుల ఎన్నికల ప్రచారం ఖర్చు పరిమితిపై ఎన్నికల అధికారులు లెక్కింపు చేపట్టనున్నారు. పార్టీ అభ్యర్థి అయినా, స్వతంత్ర అభ్యర్థి అయినా ఇద్దరికీ ఖర్చు పరిమితి ఒకేలా ఉంటుంది. మున్సిపల్ వార్డు కౌన్సిలర్ అభ్యర్థికి గరిష్టంగా రూ.1,00000లు ఉండగా, కార్పొరేషన్ అభ్యర్థికి గరిష్టంగా రూ.1,50000 లోపు ఖర్చుచేయాల్సి ఉంటుంది.ఫ్లెక్సీలు, బ్యానర్లు, వాహనాల అద్దె, మైక్ లేదా డీజే, సభలు, సమావేశాల నిర్వహణ, సోషల్ మీడియా ప్రచారం, కార్యకర్తలకు భోజనాలు, తాగునీరుపై పెట్టిన వ్యయాలన్నిటినీ ఎన్నికల ఖర్చు కిందే లెక్కిస్తారు. పార్టీ చేసిన ఖర్చు కూడా అభ్యర్థి ఖర్చుగానే పరిగణిస్తారు. ప్రతీ అభ్యర్థి తప్పనిసరిగా ఎన్నికల ఖర్చుల రిజిస్టర్ నిర్వహించాలి. ఎన్నికల అధికారికి మధ్యలో, ఎన్నికల తర్వాత 30రోజులలోపు రిజిస్టర్ తప్పక చుపించాలి. ఖర్చుల పరిమితి మించితే ఎన్నిక రద్దయ్యే ప్రమాదం ఉంది. అనర్హత వేసి భవిష్యత్తు ఎన్నికల్లో పాల్గొనకుండా నిషేధం విధించే అవకాశం ఉంది. ఎన్నికల ఖర్చు విషయంలో పార్టీ అభ్యర్థికి ప్రత్యేక సడలింపు అంటూ ఏమీ ఉండదు. స్వతంత్ర అభ్యర్థికీ అదే పరిమితి వర్తిస్తుంది. అభ్యర్థుల ఖర్చులపై అధికారులు గట్టి నిఘా వేసి ఉంచుతారు. ప్రతీ రూపాయి లెక్కిస్తారు. అయితే అభ్యర్థి అనుమతితో లేదా ఆదేశంతో జరిగిన ప్రతీ ఖర్చు ఖచ్చితంగా లెక్కలోకి వస్తుంది.

## బ్యాలెట్ పేపర్ల ముద్రణ పక్కాగా నిర్వహించాలి

● ఎన్నికల సంఘం నిబంధనల మేరకే గుర్తుల కేటాయింపు ● జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ విజయేంద్ర బోయి

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి4 ప్రభాతవార్త:** 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా బ్యాలెట్ పేపర్ల ముద్రణలో అప్రమత్తంగా వ్యవహరించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ విజయేందిరబోయి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో బ్యాలెట్ పేపర్ల ముద్రణ కొరకు ఎంపిక చేసి ప్రింటింగ్ ప్రెస్‌ను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ తో కలిసి ఆకస్మికంగా సందర్శించి ముద్రణ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా నామినేషన్ల ప్రక్రియ ముగిసిందని,నామినేషన్ల ఉప సంహరణ అనంతరం అర్హత గల అభ్యర్థులకు నిబంధనల ప్రకారం ఎన్నికల గుర్తులు కేటాయించడం జరిగిందని తెలిపారు. మహబూబ్ నగర్ నగరపాలక సంస్థ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 60డివిజన్లలో 347మంది, భూత్పూర్ మున్సిపల్ పరిధిలోని 10వార్డులలో 41మంది, దేవరకద్ర మున్సిపల్ పరిధిలోని 12వార్డులలో 40 మంది, అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారని తెలిపారు. జిల్లాలోని 1 మున్సిపల్ కార్పొరేషన్, 2 మున్సి పాలిటీలలో మొత్తం 428 మందిఅభ్యర్థులు పోటీలో ఉన్నారని తెలిపారు. ఈ నేపథ్యంలోఎన్నికల పోటీలో ఉన్న అభ్యర్థులకు ఎన్నికల సంఘం నిబం ధనల ప్రకారం గుర్తులు కేటాయించడం జరిగిందని, ప్రింటింగ్ ప్రెస్ యాజ మాన్యం బ్యాలెట్ పేపర్ల ముద్రణ సమయంలో అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. ఫిబ్రవరి 11వ తేదీన పోలింగ్, 12వ తేదీన రీపోలింగ్ (ఏమైనా ఉన్నట్లయితే), 13వ ఓట్లలెక్కింపు ప్రక్రియ చేపట్టి గెలుపొందిన అభ్యర్థుల ప్రకటన జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ నగరపాలక సంస్థ కమిషనర్ రామానుజుల రెడ్డి,బ్యాలెట్ పేపర్ ప్రింటింగ్ నోడల్ అధికారి డిఆర్‌డిఓ నర్సింహులు,పోస్టల్ బ్యాలెట్‌నోడల్ అధికారి, ఉద్యానశాఖ డిడి వేణుగోపాల్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



బ్యాలెట్ పేపర్ల ముద్రణను పరిశీలిస్తున్న కలెక్టర్ విజయేంద్రబోయి

## అన్నీ పార్టీలకు ఒక్కటే రూల్ ఉండాలి

◆ మాజీ మంత్రి పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు తొలగించడంతో ఆగ్రహం

◆ జడ్చర్ల మున్సిపల్ కార్యాలయం ముందు బీఆర్ఎస్ నాయకుల నిరసన

**జడ్చర్ల, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:** అన్ని పార్టీలకు ఒకటే రూల్ వర్తించాలని, అధికార పార్టీకి మున్సిపల్ అధికారులు వత్తాసు పలకడం సరైన పద్ధతి కాదని బిఆర్ఎస్‌నాయకులు ఆరోపించారు. మాజీ మంత్రి మహబూబ్‌నగర్ బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు డా.సి. లక్ష్మారెడ్డి జన్మదినం సందర్భంగా జడ్చర్ల పట్టణంలో ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. మంగళవారం ఫిబ్రవరి 3 ఆయన బర్త్డే అయితే బుధవారం రోజు ఫ్లెక్సీలు తొలగించడంపై స్థానిక బిఆర్ఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.జడ్చర్ల మున్సిపల్ పరిధిలో అన్ని పార్టీలకు ఇదే రూల్ వర్తించాలన్నారు. ఇకమీదట ఏకార్యక్రమం జరిగిన పార్టీకి, నాయకులకు సంబంధం లేకుండా మరుసటి రోజు ఉదయమే -మిగతా4లో..



జడ్చర్ల మున్సిపల్ కార్యాలయం ఎదుట బీఆర్ఎస్ నాయకులు నిరసన చేస్తున్న దృశ్యం

## వృత్తిపరమైన నైపుణ్యాలను నిరంతరం పెంపొందించుకోవాలి

● శిక్షణలో నేర్చుకున్నది.. క్షేత్రస్థాయిలో అమలు చేయాలి

● ప్రజల మన్ననలు పొందే అధికారులే నిజమైన పరిపాలకులు

● నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:** ప్రజాస్వామ్య వ్యవస్థలో పరిపాలనకు కేంద్రబిందువు ప్రజలేనని, అలాంటి ప్రజల మన్ననలు పొందాలంటే అధికార యంత్రాంగం తన బాధ్యతలను మరింత నైపుణ్యంతో, సమర్థతతో నిర్వహించాల్సిన అవసరం ఉంటుందని,అందుకు అనుగుణంగానే నైపుణ్యాల పెంపుదలకు అధికారులు క్షేత్రస్థాయి శిక్షణ తరగతులను వినియోగించుకోవాలని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పేర్కొన్నారు.హైదరాబాద్ మానవ వనరుల అభివృద్ధిశిక్షణ సంస్థ ఆధ్వర్యంలో రెండో బ్యాచ్,గ్రూప్-1 అధికారుల నల్లమల్ల ట్రెక్కింగ్ మరియు స్టడీ టూర్‌ను బుధవారం నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోని గిరిజన సంక్షేమ శాఖశిక్షణ కేంద్రంలో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు కేవలం నిబంధనల అమలుకే పరిమితం కాకుండా ప్రజల అవసరాలను అర్థం చేసుకుని స్పందించే దృక్పథాన్ని అలవరుచుకోవాలన్నారు. అదే నిజమైన పరిపాలనకు కొలమానం అని పేర్కొన్నారు. వేగంగా మారుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో అధికారులు తమ వృత్తిపరమైన నైపుణ్యాలను నిరంతరం మెరుగుపరుచుకోవాలని, సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగిస్తూ, సమయ పాలన, స్పష్టమైన సమాచార వ్యవహారం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించే దిశగా విధులు నిర్వర్తించాలని -మిగతా4లో..

## రాజీవ్ బీమా ప్రాజెక్టుకు అవసరమైన భూ సేకరణను సకాలంలో పూర్తి చేస్తాం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి4 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లాలోని కొల్లాపూర్, పెంట్లవెల్లి, మండలాల పరిధిలో నిర్మాణంలో ఉన్న రాజీవ్ బీమాప్రాజెక్టుకు అవసరమైన భూ సేకరణ ప్రక్రియలో భాగంగా మిగిలి ఉన్న 8 హెక్టార్ల భూమిని వెంటనే సేకరించి, ప్రాజెక్టు నిర్మాణపనులకు ఎలాంటిఆటంకాలు కలగకుండా త్వరితగతిన అప్పగించేలా జిల్లా యంత్రాంగం తగిన చర్యలు తీసుకుంటుందని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. బుధవారం ఢిల్లీలోని కేబినెట్ సెక్రటేరియట్ నుండి భారత ప్రభుత్వ కార్యదర్శి (సమన్వయం)అధ్యక్షతన,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు,వివిధ జిల్లాల కలెక్టర్లతో పీఎంజీ వివిధ అభివృద్ధి ప్రాజెక్టుల పనుల పురోగతి భూసేకరణపై వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో నాగర్‌కర్నూల్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి అదనపు కలెక్టర్, అమరేందర్‌తో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పాల్గొన్నారు.ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లా పరిధిలోని కొల్లాపూర్, పెంట్లవెల్లి మండలంలో నిర్మితమవుతున్న రాజీవ్ బీమా ప్రాజెక్టు భూ సేకరణ పురోగతిపై వివరాలను కలెక్టర్ క్యాబినెట్ సెక్రటరీకి వెల్లడించారు. ప్రాజెక్టుకు అవసరమైన 59.04 హెక్టార్ల భూసేకరణ అవసరం కాగా ఇప్పటివరకు 50.39 హెక్టార్ల భూసేకరణ పూర్తి చేయడంజరిగిందని, మిగిలిన 8.04 హెక్టార్ల భూసేకరణ పనులను పూర్తి చేసి వెంటనే ప్రాజెక్టు నిర్మాణ పనులకు అణువుగా ఉండేలా అప్పజెప్పడం జరుగుతుందని కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వివరించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ అమరేందర్, జిల్లా పరిశ్రమల అధికారి బి.సచిన్, డిప్యూటీ కలెక్టర్ భూ సేకరణ అధికారిని అరుణ రెడ్డి, కలెక్టరేట్ భూ సేకరణ విభాగపు సూపరింటెండెంట్ సి.నారాయణ పాల్గొన్నారు.

## ఫతేపూర్ శివారులో రెచ్చిపోతున్న ఇసుక మాఫియా

**అధికారుల కళ్ళు కప్పి శివారు పేరుతో ఇసుక దందా**


ఇసుక డంపులు

**నవాబుపేట,ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :** నవాబుపేట మండల పరిధిలోని ఫతేపూర్ శివారులో అధికారుల కళ్ళు కప్పి అయిదారు గురు ఫిల్టర్ ఇసుక పగలు ఫిల్టర్ చేసి రాత్రి వేళల్లో చుట్టుపక్కల గ్రామాలకు నవాబుపేట మండలం పరిధిలోని గ్రామాలకు ఎలాంటి అనుమతులు లేకుండా యథేచ్చగా అక్రమంగా ఇసుక రవాణా జోరుగా రవాణా చేస్తున్నారు. గ్రామంలోని శివార్లలో నుండి దాదాపు 6 గురు ఫిల్టర్ చేస్తూ ట్రాక్టర్లో ఇసుకను అక్రమంగా తరలిస్తూ గ్రామంలోని వివిధ ప్రాంతాల్లో ఇసుక డంపులను ఏర్పాటు చేశారు. రాత్రివేళలో ఇసుక డంపుల నుండి ట్రాక్టర్ల ద్వారా చుట్టుపక్కల గ్రామాలకు తరలించి అక్రమార్కులు సొమ్ము చేసుకుంటున్నారు. పట్టపగలే అక్రమంగా ఇసుక తరలిస్తున్న అటు రెవెన్యూ, ఇటు పోలీసు అధికారులు నవాబుపేట మండల పరిధి శివారు కాకపోవడంతో ఇసుక ఫిల్టర్‌దారులు యదేచ్ఛగా ఫిల్టర్ చేసిన ఇసుక సరఫరా చేస్తున్నారని అధికారులకు సమాచారం ఇస్తే మా పరిధిలోకి రాదు అని చెప్తున్నారు అని గ్రామస్తులు, స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి అక్రమ ఇసుక రవాణాపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు, స్థానికులు కోరుతున్నారు.

## క్యాన్సర్‌పై ప్రత్యేకంగా అవగాహన

**ఉప్పునుంతల, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :** ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం ఉప్పునుంతల ఆసుపత్రిలో క్యాన్సర్ వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించే లక్ష్యంతో ప్రత్యేక వైద్య శిబిరాన్ని వైద్యాధికారి డా. స్వప్న ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డా. స్వప్న మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా అత్యధికంగా ప్రజలను ప్రభావితం చేస్తున్న తీవ్రమైన వ్యాధుల్లో క్యాన్సర్ ప్రధానమైనదని తెలిపారు. సరైన అవగాహన లేక చాలామంది ప్రారంభ దశలో గుర్తించక ప్రాణాలు కోల్పోతున్నా రని ఆవేదన వ్యక్తం చేశారు. క్యాన్సర్‌ను తొలిదశలో గుర్తిస్తే పూర్తిగా నయం చేసే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, అందుకే స్క్రీనింగ్, రెగ్యులర్ చెకప్‌లు, ఆరోగ్యకరమైన జీవనశైలి ఎంతో కీలకమని వివరించారు. సరైన ఆహారం, వ్యాయామం, పొగాకు , మద్యం వంటి హానికర అలవాట్లకు దూరంగా ఉండడం ద్వారా సుమారు 30 నుంచి 40 శాతం వరకు క్యాన్సర్ కేసులను నివారించవచ్చని పేర్కొన్నారు. ఈ శిబిరంలో భాగంగా విద్యార్థులకు రక్త పరీక్షలు నిర్వహించి, ఆరోగ్య స్థితిపై సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో డా. స్వప్న , డా. అభిలాష్ తో పాటు ఎంఎల్ హెచ్‌పిఎస్, హెల్త్ అసిస్టెంట్లు శ్రీనివాసులు,ఆశా కార్యకర్తలు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు. అదేవిధంగా ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇటువంటి శిబిరాలు నిర్వహించడం ద్వారా ఆరోగ్యంపై చైతన్యం పెరిగి, వ్యాధులను ముందుగానే గుర్తించే అవకాశాలు మెరుగవుతాయని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేశారు.


విద్యార్థుల నుంచి నమునా లు సేకరిస్తున్న వైద్య సిబ్బంది

## 3వ వార్డులో జీడి మౌనిక జోరుగా ప్రచారం

**హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి**

**మద్దూరు, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :** మద్దూరు మున్సిపాలిటీ కేంద్రంలోని 3వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జీడి మౌనిక-ప్రకాష్ హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ పురవీధుల గుండా విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ఇంటింటా తిరుగుతూ ఓటర్లను కలుసుకుని, హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే వార్డు అభివృద్ధికి పూర్తిస్థాయిలో తోడ్పడతానని హామీ ఇచ్చారు. డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం, రోడ్ల అభివృద్ధి, తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించే కౌన్సిలర్‌గా పనిచేస్తానని పేర్కొంటూ, హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని మరోసారి ఓటర్లను కోరారు.ఈ ప్రచార కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని నినాదాలు చేస్తూ మద్దతు తెలిపారు.

## జర్నలిస్టు కుటుంబానికి చెక్కు అందజేత

**జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చందు నాయక్**

**ఉప్పునుంతల,ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :**తెలంగాణ రాష్ట్రంలో అమరులైన జర్నలిస్టు కుటుంబాలకు తెలంగాణ మీడియా అకాడమీ అండగా నిలుస్తుందని జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు టి యు డబ్ల్యూజే హెచ్ 143 చందు నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వందలాది మంది జర్నలిస్టుల కుటుంబాలకు భరోసా కల్పించిందన్నారు. బుధవారం హైదరాబాదులోని తెలంగాణ మీడియా అకాడమీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా 17 మంది జర్నలిస్టుల కుటుంబాలకు పెన్షన్ మంజూరు చేసి వారికి చెక్కుల ను అందజేశారు. నియోజకవర్గంలోని లింగాల మండలం చెందిన సీనియర్ జర్నలిస్టు రఘుపతి రాథోడ్ గత ఏడాది క్రితం మృతి చెందాడని, ఆయన కుటుంబానికి తెలంగాణ మీడియా అకాడమీ ద్వారా మంజూరైన రూ. లక్ష రూపాయల చెక్కును మృతుని సతీమణి అలివేలుకు అందజేశారని తెలిపారు. అదేవిధంగా అలివేలకు మీడియా అకాడమీ నెలకు రూ.3 వేల చొప్పున ఐదేళ్లపాటు పెన్షన్ సౌకర్యం కల్పించినట్లు ఆయన వివరించారు. తనకు అండగా నిలిచిన మీడియా అకాడమీకి, సహకరించిన చందు నాయక్ కు మృతుడు సీనియర్ జర్నలిస్టు రఘుపతి రాథోడ్ సతీమణి అలివేల ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.


చెక్కు అందజేస్తున్న మీడియా అకాడమీ ప్రతినిధులు

## దేవరకద్ర మున్సిపల్ అభివృద్ధి బిఆర్‌ఎస్‌తోనే సాధ్యం

**దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి**

**దేవరకద్ర,ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:** దేవరకద్ర మున్సిపల్ అభివృద్ధి బిఆర్‌ఎస్‌తోనే సాధ్యమైందని దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. బుధవారం ఒకటి, రెండు, మూడు, ఆరవ, వార్డులలో మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర రెడ్డి బిఆర్‌ఎస్ నాయకులతో కలిసి ముమ్మర ప్రచారం నిర్వహించారు. గత బిఆర్‌ఎస్ పాలన ఎలా ఉందో ప్రస్తుతం రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో ప్రజలు గమనించి ఓటెయ్యాలని విజ్ఞప్తి చేశారు. బిఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. మళ్లీ మనం అధికారంలోకి రాబోతున్నామని, ఓటర్లతో మాట్లాడుతూ భరోసా కల్పించారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో దేవరకద్ర లో బిఆర్‌ఎస్ పార్టీ జెండా ఎగరాలని ఆకాంక్షించారు.


ఇంటింటి ప్రచారంలో దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల

## ఆడపిల్లలను వేధిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు

**ధన్వాడ, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :** జిల్లా ఎస్పీ డా. వినీత్ ఆదేశాల మేరకు ఎస్సై రాజశేఖర్ ఆధ్వర్యంలో ధన్వాడ మండలంలోని కిస్టాపూర్ గ్రామ జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో షీ టీమ్ పోలీసులచే విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు, బాలికలపై జరుగుతున్న వేధింపులు, ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, బ్లాక్ మెయిలింగ్, సోషల్ మీడియా ద్వారా వచ్చే తప్పుడు కాల్స్, మెసేజ్‌లపై అవగాహన కల్పించారు. వేధింపులకు గురైతే వెంటనే షీ టీమ్ పోలీసులను లేదా షీ టీమ్ హెల్ప్‌లైన్ నంబర్ 8712670398 ను సంప్రదించాలని సూచించారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని తెలిపారు. అలాగే ఏహెచ్‌టీయూ ద్వారా మానవ అక్రమ రవాణా, బాల్య వివాహాలు తదితర నేరాల నివారణకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. జిల్లా కేంద్రంలోని భరోసా సెంటర్ ద్వారా బాధిత మహిళలకు కౌన్సిలింగ్ సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ పోలీసులు బాలరాజు, చెన్నయ్య, జ్యోతి, కవిత, విద్యార్థులు పాల్గొన్నారు.


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న షీటీం సభ్యులు

# పరిశీలకులు కీలక బాధ్యతలు నిర్వర్తించాలి

## జిల్లా ఎన్నికల అథారిటీ జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి

**వనపర్తి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:**మున్సిపల్ ఎన్నికలు పారదర్శకంగా స్వేచ్ఛాయుత వాతావరణంలో జరగడానికి పోలింగ్ రోజున సూక్ష్మ పరిశీలకులు కీలక బాధ్యతలు నిర్వర్తించాల్సి ఉంటుందని జిల్లా ఎన్నికల అథారిటీ, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. ఎన్నికల నిర్వహణలో సూక్ష్మ పరిశీలకుల బాధ్యతల విషయంలో బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా సాధారణ ఎన్నికల పరిశీలకులు జి. లక్ష్మీబాయితో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మైక్రో అబ్జర్వర్ల బాధ్యతలను వివరిస్తూ జిల్లాలోని మున్సిపాలిటీల్లో ఇప్పటికే గుర్తించిన సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో మాత్రమే పోలింగ్ పారదర్శకంగా నిర్వహించేందుకు సూక్ష్మ పరిశీలకులు (మైక్రో అబ్జర్వర్‌లను) నియమించడం జరుగుతుందన్నారు.సమస్యాత్మక పోలింగ్ కేంద్రంలో పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించాలంటే మైక్రో అబ్జర్వర్ కీలక బాధ్యత నిర్వర్తించాల్సి ఉంటుందని తెలియజేశారు. పోలింగ్ రోజున ఉదయాన్నే 6 గంటల లోపు కేటాయించిన పోలింగ్ కేంద్రాన్ని చేరుకొని ఏర్పాట్లు ఏవిధంగా ఉన్నాయి, పోలింగ్ ఏ విధంగా జరుగుతుంది, ఎన్నికల నియమ నిబంధనలు పకడ్బందీగా అమలు జరుగుతుందా లేదా అనేది నిశితంగా గమనిస్తూ ఏమైనా పొరపాట్లు గమనిస్తే వెంటనే సాధారణ ఎన్నికల పరిశీలకుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు జి. లక్ష్మీ బాయి మాట్లాడుతూ మైక్రో అబ్జర్వర్లు తమ బాధ్యతల పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, శిక్షణ సందర్భంగా ఏమైనా అనుమానాలు ఉంటే నివృత్తి చేసుకోవాలని సూచించారు . పోలింగ్ రోజున చెక్ లిస్ట్ పెట్టుకొని ఎన్నికలు నియమ నిబంధనల ప్రకారం సజావుగా జరుగుతుందా లేదా అనేది నిశితంగా గమనిస్తూ ఎప్పటికప్పుడు తనకు సమాచారం ఇవ్వాలని సిలుచించారు. సమస్యాత్మక ప్రాంతాల్లో పోలింగ్ పారదర్శకంగా నిర్వహించేందుకు మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకదంగా ఉంటుందని తెలియజేశారు. మాస్టర్ ట్రైనర్ శ్రీనివాసులు, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య, మైక్రో అబ్జర్వర్లకు పోలింగ్ రోజున వారి బాధ్యతల పై అంశం వారిగా శిక్షణ ఇచ్చారు. లీడ్ బ్యాంక్ మేనేజర్ శివకుమార్, శిక్షణ నోడల్ అధికారి రామ మహేశ్వర రావు, డిప్యూటీ ఎల్డియం సాయి, మైక్రో అబ్జర్వర్లు పాల్గొన్నారు.


శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, ఎన్నికల పరిశీలకులు జి. లక్ష్మీ బాయి

# పార్టీలో చేరినప్పుడు హామీ ఇచ్చాం..

## టికెట్ రాని వారికి సముచితస్థానం కల్పిస్తాం ,డీసీసీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:** ఎంపీ, ఎమ్మెల్యే ఎన్నికల్లో చాలా మంది పార్టీలో చేరినప్పుడూ టికెట్లు ఇస్తామని వాగ్దానం చేశామని, అందువల్ల వారికి ఇవ్వడం జరిగిందని టికెట్లు రాని వారికి రాబోయే రోజుల్లో మంచిస్థానం కల్పిస్తామని డిసిసి అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్ భరోసా ఇచ్చారు. కార్పొరేషన్లో టికెట్ల కేటాయింపులో అన్ని కులాలకు అవకాశాలు కల్పించినట్లు డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మొత్తం 60 డివిజన్లలో 52 సీట్లను ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు కేటాయించడం జరిగిందన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందన్నారు. ఈమేరకు సీట్ల కేటాయింపు జరిగిందన్నారు. చాలా మంది పార్టీ సీనియర్లకు అవకాశాలు కల్పించినట్లు తెలిపారు. కాని కొంతమంది సీనియర్లకు టికెట్లు ఇవ్వలేకపోయామని తెలిపారు. టికెట్ ఆశించి దక్కకపోవడంతో చాలా మంది పోటీల్లో ఉన్నారని, రెబల్స్ నిలబడ్డవారు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం పాటుపడాలని కోరారు. రెబల్స్ పోటీచేసేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, పార్టీ నుంచి సస్పెండ్ చేస్తామని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ 50కి పైగా డివిజన్లలో గెలుపొందేలా ప్రజలు పార్టీకి మద్దతుగా నిలిచి విజయాన్ని అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సమావేశంలో టీపీసీసీ అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి, నాయకులు చంద్రకుమార్ గౌడ్, రిటైర్డ్ ఉద్యోగ సంఘాల నాయకులు అంజయ్య చారి, బాలకిషన్, గట్టు వెంకటరెడ్డి, గౌస్ పాష, చెన్న కిష్టయ్య పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సంజీవ్ ముదిరాజ్

# ఉప్పునుంతలలో క్రీడా సంబరం

## పిఎం శ్రీ పాఠశాల ఆవరణలో సీఎం కప్ పోటీలు .. పోటీలకు 120 మంది క్రీడాకారులు

**ఉప్పునుంతల,ఫిబ్రవరి4 ప్రభాతవార్త:** సీఎం కప్ క్రీడా కార్యక్రమంలో భాగంగా బుధవారం మండల కేంద్రమైన ఉప్పునుంతల పిఎంశ్రీ జడ్పీహెచ్‌ఎస్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో మండల స్థాయి క్లస్టర్ క్రీడా పోటీలు ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ విభాగాల నుంచి మండలంలోని వివిధ క్లస్టర్లను ప్రాతినిధ్యం వహిస్తూ 120 మంది క్రీడాకారులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈపోటీలను ఎంపిడిఓ వరుణ్ తేజ్, తహసీల్దార్ అద్దంకి సునీత, మండల విద్యాశాఖాధికారి చంద్రశేఖర్, గ్రామ సర్పంచు చింత గాళ్ళ శ్రీనివాసులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యతో పాటు క్రీడలు , విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. క్రీడల ద్వారా క్రమశిక్షణ, జట్టు భావం, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని, భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ కనబర్చే అవకాశాలు ఉంటాయని విద్యార్థులను వారు ప్రోత్సహించారు. వారు ఈ కార్యక్రమానికి హాజరై క్రీడాకారులను అభినందించారు. పాఠశాల ఇంఛార్జి హెచ్‌ఎం నీలం శ్రీధర్ ఆధ్వర్యంలో సిఎం కప్ క్రీడలు విజయవంతంగా నిర్వహించారు. పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు రమేష్ సంధ్యారాణి, అంజి, రాజన్, లక్ష్మణ్‌లు క్రీడాకారులకు శిక్షణ, మార్గదర్శనం అందిస్తూ పోటీలో పాల్గొన్న క్రీడాకారులను అభినందించారు. క్రీడాకారులు, మండలంలోని అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని క్రీడాకారులను ఉత్సాహపరిచారు. ఉప్పునుంతల మండలంలో క్రీడా సంస్కృతి మరింత బలపడేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని స్థానికులు అభిప్రాయపడ్డారు. విజేతలుగా నిలిచిన జట్లను తదుపరి స్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అద్దంకి సునీత, ఎంపిడిఓ వరుణ్ తేజ, మండల విద్యాశాఖాధికారి చంద్రశేఖర్, గ్రామ సర్పంచు చింత గాళ్ళ శ్రీనివాసులు, ఉప సర్పంచ్ అంతటి శైలజ వెంకటయ్యగౌడు, అయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


పిఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగిన సిఎం కప్ క్రీడలు

# గ్రామ మహిళ మండలి భవనానికి భూమిపూజ

**ఉప్పునుంతల, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :** గ్రామీణ మహిళల సాధికారత దిశగా కంసానిపల్లి గ్రామంలో కీలక ముందడుగు పడింది. నాగర్ కర్నూల్ జిల్లా ఉప్పునుంతల మండల కేంద్రంలోని కంసానిపల్లి గ్రామంలో మహిళా మండలి భవన నిర్మాణానికి గ్రామ సర్పంచ్ చీమర్ల లలిత వెంకటేశ్వర్లు భూమి పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మహిళలకు ప్రత్యేక వేదికగా ఈ భవనం ఉపయోగపడుతుందని, మహిళా సంఘాల సమావేశాలు, శిక్షణ కార్యక్రమాలు, స్వయం ఉపాధి కార్యకలాపాలకు ఇది కేంద్రంగా మారుతుందని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధిలో మహిళల పాత్ర మరింత బలోపేతం కావాలని ఆమె ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చీమర్ల లలిత వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి సురేష్, సీనియర్ న్యాయవాది,మాజీ సర్పంచ్ కర్నే లక్ష్మీనారాయణ, శ్రీ ఉమామహేశ్వర దేవస్థాన కమిటీ డైరెక్టర్ కట్ట శేఖర్ రెడ్డి, గ్రామ పంచాయతీ సిబ్బంది, మహిళా సంఘాల ప్రతినిధులు గ్రామస్తులు పాల్గొన్నారు. మహిళా మండలి భవన నిర్మాణంతో కంసానిపల్లి గ్రామంలో మహిళల సామాజిక, ఆర్థిక అభివృద్ధికి కొత్త దిశ ఏర్పడనున్నదని గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

**దేవదారి కుంట తండాలో.....** మండలంలోని దేవదారి కుంట తండాలో మహిళా సమైఖ్య భవనానికి గ్రామ సర్పంచ్ మంగమ్మ భూమి పూజ చేశారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మంజూరైన గ్రామ మహిళా సమాఖ్య భవనానికి సర్పంచ్ చేతుల మీదుగా భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మంగమ్మ రతన్ సింగ్, ఉప సర్పంచ్ మంగమ్మ చంద్రునాయక్, పంచాయతీ కార్యదర్శి చందర్ లాల్, గిరిజన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


మహిళా సమాఖ్య భవనానికి భూమి పూజ

# క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసేందుకే సీఎం కప్

**చిన్న చింతకుంట, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :** మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న బాలబాలికల్లో క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసేందుకే సీఎం కప్ ఎంతో దోహదపడుతుందని సీఎం కప్ నిర్వహ ణ కమిటీ మండల కన్వీనర్ ఎంపీడీవో లక్ష్మీ నర్సింహులు తెలిపారు. బుధవారం మండలంలోని లాల్‌కోట జడ్పీ ఉన్నత పాఠశాలలో ఆయా క్లస్టర్‌లో ప్రతిభ చూపిన పాఠశాలల జట్లతో ఖోఖో, వాలీబాల్ పోటీల ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల స్థాయిక్రీడల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు నియోజకవర్గ,జిల్లా , రాష్ట్రస్థాయిలో రాణించాలని ఆయన ఆకాంక్షించారు. విద్యలో రాణి స్తూనే క్రీడల్లో చక్కటి ప్రతిభ కనబరిచి జాతీయస్థాయిలో రాణించి గ్రా మానికి, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని తహసిల్దారు ఎల్లన్న కోరారు.క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని ఓటమికి కృంగిపోకుండా క్రీడాకారులు క్రీడల్లో మెలకువలను తెలుసుకొని మరోసారి గెలుపుకై సిద్ధంకావాలని ఎంఈఓ మురళీకృష్ణ తెలిపారు.మండలస్థాయిపోటీల్లో గెలుపొందినజట్లు ఖోఖోలో బాలుర విభాగంలో వడ్డేమాన్ (ప్రథమం) లాల్ కోట (ద్వితీయ) స్థానంలో గెలుపొందారు. బాలికల విభాగంలో చిన్న చింతకుంట (ప్రథమం) వడ్డేమాన్ (ద్వితీయ) స్థానాలను సాధించారు. వాలీబాల్ పోటీల్లో గెలుపొందిన జట్లు బాలుర విభాగంలో నెల్లికొండి (ప్రథమం) లాల్‌కోట (ద్వితీయ) స్థానంలో బాలికల విభాగంలో చిన్న చింతకుంట (ప్రథమం) లాల్‌కోట క్లస్టర్ (ద్వితీయ) స్థానంలో రాణించారు. గెలుపొందిన జట్లకు షీల్డ్‌లను అధికారులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గోపాల్, ఉపసర్పంచ్ రవి కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నరేందర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రాజు, గ్రామ నాయకులు వెంకటేష్, సిఆర్పి విజయ్ సింహ, ఉపాధ్యాయ బృందం, పీఈటీలు పాల్గొన్నారు.


క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న అధికారులు

# పేరు మార్పిడి అమలు పరచిన చట్టాన్ని వెంటనే రద్దు చేయాలి

**ఉప్పునుంతల, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :** గ్రామీణ ప్రాంతాలలో ఉన్న కూలీలకు స్థానికంగా ఉపాధి కల్పిస్తున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్పిడి కోసం కేంద్ర ప్రభుత్వం అమలు పరిచిన చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ఎంపీడీఓ వరుణ్ తేజకు వినతి పత్రాన్ని అందజేశారు. 2005లో అమలు పరిచిన మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్చి విక్షిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్ గర్ అండ్ అజీవికా మిషన్ (గ్రామిన్) విబి జి రామ్ జీ చట్టాన్ని మోడీ ప్రభుత్వం కుట్ర పడుతూ అమలు పరిచిన చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని, మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రాన్ని ఎంపిడిఓ వరుణ్ తేజకు అందజేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చింతల నాగరాజుతో పాటు మండల నాయకులు కేతే పల్లి శ్రీనివాసులు, మాచర్ల మహేష్ పాల్గొన్నారు.



## ఆశన్న కుటుంబాన్ని పరామర్శించిన దుష్యంత్ రెడ్డి

**నవాబుపేట, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :** మండల పరిధిలోని దిగలపల్లి కాంగ్రెస్ నాయకుడు నితికోపుల ఆశన్న తండ్రి వెంకటయ్యను మాజీ డిసిసి అధికార ప్రతినిధి దుష్యంత్ రెడ్డి పరామర్శించారు. నెతికోపుల ఆశన్న తండ్రి చెట్టుపైనుండి కిందపడి కొద్ది రోజులుగా నిమ్స్‌లో చికిత్స పొందుతూ ఇంటికి తిరిగి వచ్చిన విషయం తెలుసుకున్న మాజీ డిసిసి అధికార ప్రతినిధి మంగళవారం దిగలపల్లిలో రాత్రి ఆశన్న స్వగృహంలో వెంకటయ్యను పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. వారితోపాటు ఆసన్న కుటుంబ సభ్యులు ఉన్నారు.

## సంకల్పయాత్రకు నవాబుపేట బిజెపి శ్రేణులు

**నవాబ్‌పేట, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఎంవీఎస్ కళాశాల మైదానంలో జరిగే బిజెపి సంకల్ప సమ్మేళనానికి నవాబుపేట మండల బిజెపి నాయకులు బయలుదేరారు. పాలమూరు పురపోరులో గెలుపే లక్ష్యంగా మన నగరం మన బీజేపీ నినాదంతో మహబూబ్‌నగర్లో తొలిసారిగా నిర్వహిస్తున్న విజయ సంకల్ప సమ్మేళనానికి బుధవారం భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ హాజరయ్యారు.ఈ కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ యువ సైన్యం భారీ సంఖ్యలో తరలింది. మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీని గెలిపించడం లక్ష్యంగా తాము పని చేస్తామని నవాబుపేట మండల బిజెపి కార్యదర్శి గణేష్ చారి అన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు లక్ష్మి నారాయణ, మండల ప్రధాన కార్యదర్శి గణేష్ చారి, మల్లేష్, బీజేపీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సమైక్య భవన నిర్మాణానికి భూమి పూజ

**బాలనగర్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :** బాలానగర్ మండల పరిధిలోని పెద్దాయపల్లి గ్రామంలో బుధవారం గ్రామ మహిళా సమైక్య భవన నిర్మాణానికి సర్పంచ్ గాయత్రి లక్ష్మయ్య భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మహిళా సంఘాల వారి సమావేశాలకు మహిళా సమైక్య భవనం ఉపయోగపడుతుందన్నారు. మహిళా సమైక్య గ్రామ మహిళల అభివృద్ధికి తోడ్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ నాయక్, ఏఈ శ్రీకాంత్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ ఇప్పనూరి శంకర్, రఫిక్, వేణు, కాంగ్రెస్‌పార్టీ గ్రామఅధ్యక్షులు చెన్నయ్య,శంకర్, వార్డు సభ్యులు శివకుమార్, పసుపుల నరేష్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## రైతు ఉత్పత్తిదారుల కంపెనీ ప్రారంభం

**దామరగిద్ద,ఫిబ్రవరి4 ప్రభాతవార్త:**దామరగిద్ద,మద్దూర్, నారాయణపేట మండలాల రైతులతో కలిసి ఏర్పాటు చేసిన రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్‌ను వాటర్ సంస్థ సహకారంతో దామరగిద్దలో ప్రారంభించారు.గత 3సంవత్సరాలుగా ప్రకృతి, ఆర్గానిక్ వ్యవసాయంపై రైతులకు శిక్షణ అందిస్తూ, మహిళా సాధికారతకు ప్రాధాన్యం ఇస్తూ ఈ సంస్థ పనిచేస్తోంది. ప్రస్తుతం మండలంలోని 14 గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయం కొనసాగుతోంది. మహిళలకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో 10 మంది మహిళా డైరెక్టర్లతో కంపెనీని స్థాపించారు. భవిష్యత్తులో ఆర్గానిక్ ఉత్పత్తులకు ఫుడ్ ప్రాసెసింగ్ చేసి వ్యాపారం నిర్వహించనున్నారు.ప్రారంభోత్సవంలో సర్పంచ్ కనికిరెడ్డి,యాక్సిస్ బ్యాంక్, వాటర్‌సంస్థ ప్రతినిధులు,స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## పాఠశాలకు సౌండ్ సిస్టం వితరణ

**ఉప్పునుంతల, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :**మండలంలోని ఉప్పరిపల్లి గ్రామంలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు ఛత్రపతి శివాజీ యూత్ సభ్యులు పాఠశాలకు సౌండ్ సిస్టం వితరణ చేశారు. ఈ సందర్భంగా వారు పేర్కొంటూ గ్రామాభివృద్ధి కోసం తమ వంతు కృషి చేస్తామని, ప్రతి కార్యక్రమంలో ఛత్రపతి శివాజీ యూత్ సభ్యులు భాగస్వాములుగా ఉంటారని తమ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఛత్రపతి శివాజీ యూత్ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## క్రీడాకారులు ఓటమికి కృంగిపోరాదు

**ఎమ్మెల్యే సతీమణి కవిత మధుసూదన్ రెడ్డి**

**చిన్న చింతకుంట, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :** క్రీడల్లో గెలుపు ఓటములను సమానంగా చూడాలని దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ సతీమణి కవిత మధుసూదన్ రెడ్డి క్రీడాకారులకు సూచించారు. బుధవారం గవినోళ్ల కృష్ణారెడ్డి జ్ఞాపకార్థం నిర్వహించిన దమగ్నాపూర్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీల్లో గెలుపొందిన జట్లకు బహుమతులను అందజేసిన అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని యువత క్రీడల్లో రాణించేందుకు ఇలాంటి పోటీలుఎంతో దోహదపడతాయన్నారు. గవినోళ్ల కృష్ణారెడ్డి సేవలను ఆమె కొనియాడారు. ఈ క్రికెట్ పోటీల్లో ఓటమికి కృంగిపోకుండా మరోమారు గెలుపుకై సాధన చేయాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నరేందర్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు రెడ్డి బాలకృష్ణారెడ్డి, నాయకులు కృష్ణ కుమార్ రెడ్డి, రవిగౌడ్ తదితరులు ఉన్నారు.

## బిఆర్‌ఎస్‌కు గట్టి షాక్

**మద్దూరు, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :** మద్దూరు మున్సిపాలిటీ కేంద్రంలోని రేణివట్ల ప్రాంతంలో బీఆర్‌ఎస్ పార్టీకి చెందిన సుమారు 50 మంది కార్యకర్తలు బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై తాము కాంగ్రెస్‌లో చేరినట్లు వారు తెలిపారు.ఈ చేరికలు 10వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి గడ్డమీద గోవిందు ఆధ్వర్యంలో చేరినారు. ఈ సందర్భంగా గోవిందు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తోందని, అభివృద్ధి పనులు క్షేత్రస్థాయిలో కనిపిస్తున్నాయని అన్నారు. గత పాలనలో ప్రజలు హామీలకే పరిమితమయ్యారని విమర్శించారు.పార్టీలో చేరిన కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డా. నరసింహులు, పకీరప్ప, రాజు, అంజి, మల్లేష్, గంగప్ప, చుక్కప్ప, లాలప్ప, చెన్నప్ప, పెద్దరాజు, తిరుమలప్ప, గండిప్ప, కర్రెప్ప, మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో ప్రతిష్టమైన బందోబస్తు

**జిల్లా ఇన్చార్జ్ అడిషనల్ ఎస్పీ బాలాజీ**

**అమరచింత ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** జిల్లాలో మున్సిపల్ ఎన్నికల కోసం పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా ఇన్చార్జ్ అడిషనల్ ఎస్పీ బాలాజీ పేర్కొన్నారు. బుధవారం అమరచింత మున్సిపల్ కేంద్రంలోని ప్రభుత్వ డిఎంఆర్ జెడ్పిహెచ్ఎస్ బాలికల హైస్కూల్ లోని పోలింగ్ సెంటర్లను ఆయన పరిశీలించారు. అనంతరం పోలీస్ స్టేషన్కు కేటాయించిన ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించి ఆయన మాట్లాడుతూ 11వ తేదీ జరిగే మున్సిపల్ ఎన్నికల కోసం పోలీస్ శాఖ బందోబస్తు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని ఆయన అన్నారు. ఇప్పటికే సమస్యాత్మకమైన కేంద్రాలను గుర్తించినట్టు ఆయన పేర్కొన్నారు. జిల్లాలో ఇదివరకున్న రౌడీ షీటర్లను బైండోవర్ చేస్తున్నట్టు ఆయన తెలిపారు. ఎన్నికలవేళ చట్టాన్ని అతిక్రమించిన వారికి పై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికలు శాంతియుతంగా జరిగేలా ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన కోరారు. ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ శివకుమార్, ఎస్ఐ స్వాతి, మున్సిపల్ మేనేజర్ యూసుఫ్ తదితరులు ఉన్నారు.



ప్రభుత్వ హైస్కూల్లో పోలింగ్ కేంద్రాల వివరాలు పరిశీలిస్తున్న ఇన్చార్జ్ అడిషనల్ ఎస్పీ

## కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించండి

**గద్వాల ఫిబ్రవరి 4,ప్రభాతవార్త:** పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి అన్నారు. బుధవారం ఎమ్మెల్యే జమ్మిచెడులో గల 4,5,వ వార్డుల అభ్యర్థులను గెలిపించేందుకు ఇంటి ఇంటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి జరగాలంటే అధికార పార్టీకి అభ్యర్థులకు ఓటు వేసి, వేయించి గెలిపించాలని ఎమ్మెల్యే కోరారు. మున్సిపాలిటీ ఎన్నికలలో భాగంగా జమ్మి చెడులోని 4వ కౌన్సిలర్ అభ్యర్థి లలితమ్మ,5వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి నాగరాజు అభ్యర్థులకు మద్దతుగా గద్వాల ఎమ్మెల్యే ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి వేయించి అత్యధికమైన భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రచారం చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయం కమిటీ చైర్మన్ బోయ వెంకటరాములు జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, చెన్నయ్య ,జి. వేణుగోపాల, శేషం పల్లి నర్సింహులు, ఆలయం కమిటీ డైరెక్టర్స్ నాయకులు ప్రవీణ్ యుగంధర్ గౌడ్, రాముడు, శ్రీరాములు, రవి, మైసుద్దీన్, దావీదు నర్సింహులు, సువంద, బీసన్న, తదితరులు పాల్గొన్నారు.



నాగరాజు ను గెలిపించాలని ఓట్లను అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే

## లేబర్ కోడ్స్‌కు వ్యతిరేకంగా జరిగే సమ్మెను విజయవంతం చేయాలి

**గద్వాల ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** ప్రభుత్వరంగ భీమా పరిశ్రమను కాపాడేందుకు నాలుగు లేబర్ కోడ్స్ పై జరిగే సమ్మెను విజయవంతం చేయాలని ఐ.సి.ఈ.యు. ప్రధాన కార్యదర్శి బంగి రంగారావు పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఎల్ఐసి ఆఫీస్ ఆవరణలో డిమాంస్ట్రేషన్ నిర్వహించగా ఈ కార్యక్రమంలో రంగారావు గారు మాట్లాడుతూ ప్రభుత్వ రంగ భీమా పరిశ్రమను కాపాడుకునేందుకు, 4 లేబర్ కోడ్స్ కు వ్యతిరేకంగా ఈ నెల 12వ తారీకున జరిగే దేశవ్యాప్త సాధారణ సమ్మెలో భారీగా పాల్గొనాలని తెలిపారు.పది ప్రధాన కేంద్ర ట్రేడ్ యూనియన్లు, అనేక స్వతంత్ర ఫెడరేషన్లు – బీమా, బ్యాంకింగ్ రంగాల సంఘాలతో కూడిన జాయింట్ ప్లాట్‌ఫామ్, కార్మికుల హక్కులపై ప్రభుత్వ దాడికి వ్యతిరేకంగా దేశవ్యాప్త సాధారణ సమ్మెకు పిలుపు ఇచ్చిందన్నారు. లేబర్ కోడ్స్‌ను ప్రభుత్వం, దాని మద్దతుదారులైన కార్పొరేట్ మీడియా ప్రగతిశీలం ఆధునికం చారిత్రాత్మకం అంటూ ప్రచారం చేస్తున్నా, వాస్తవం పూర్తిగా భిన్నంగా వుందన్నారు. ఇవి కార్మికులపై బహిరంగ యుద్ధ ప్రకటనలనీ,ఇవి ఈజ్ ఆఫ్ లివింగ్ కాదనీ, కార్పొరేట్ల కోసం ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ మాత్రమే అనీ అన్నారు.ఈ కార్యక్రమంలో నర్సింగ్,రాఘవేంద్ర,ఉదయ్, రంగయ్య ,పద్మావతి, సురజ్, కృష్ణ, చైతన్య, శివ, శంకర్, మనీష్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రధాన కార్యదర్శి బంగీ రంగారావు

## క్యాన్సర్ ప్రాథమిక దశలో గుర్తిస్తే చికిత్స సులభం

**బిజినేపల్లి ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను బుధవారం నాగర్ కర్నూల్ మెడికల్ కళాశాల 2024 బ్యాచ్ విద్యార్థులు కళాశాల ప్రిన్సిపాల్ డా. రమాదేవి,కమ్యూనిటీ మెడిసిన్ విభాగాధిపతి డా. ఉమారాణి ఆదేశాల మేరకు క్షేత్రస్థాయి సందర్శన చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డా. శివకుమార్ ఆసుపత్రికి వచ్చిన రోగులకు బాలింతలకు క్యాన్సర్ వ్యాధిపై కళాశాల విద్యార్థులచే ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. క్యాన్సర్ వ్యాధి ప్రాథమిక దశలో గుర్తిస్తే చికిత్స సులభమని ఆయన అన్నారు. క్యాన్సర్ వ్యాధి యొక్క లక్షణాలు శరీరంలో అకారణంగా బరువు తగ్గడం,స్వరంలో బొంగురు పోవడం,అకారణంగా మలమూత్రంలో రక్తం పడడం, శరీరంలో నొప్పిలేని గడ్డలు పుట్టుమచ్చలు పెరగడం, సాధారణ మహిళలకు స్తనంలో నొప్పిలేని గడ్డలు,కనతులు ఏర్పడడం,నోటిలో మానని పుండు,ప్రేగులో అల్సర్ వంటి ప్రాథమిక లక్షణాలు ఉంటాయని అన్నారు. మెడికల్ కళాశాల విద్యార్థులు ఆస్పత్రిలో నిర్వహిస్తున్న టీకాల కార్యక్రమాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రాణాంతక వ్యాధుల బారిన పడకుండా ప్రభుత్వం సూచించిన విధంగా తప్పనిసరిగా వ్యాధి నిరోధక టీకాలు నవజాత శిశువులకు చిన్నారులకు తప్పనిసరిగా వేయించాలని చిన్నారుల తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డా.రిషిత, డా.రోహిత్, హెల్త్ సూపర్‌వైజర్ కే.గంగ, మెడికో సోషల్ వర్కర్ డి.బాలమ్మ మెడికల్ కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



క్షేత్రస్థాయి సందర్శన లో మెడికల్ కళాశాల విద్యార్థులు

## మహిళా సమాఖ్య భవనానికి భూమి పూజ

**కల్వకుర్తి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:** కల్వకుర్తి మండలం జిల్లెల్ల గ్రామంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో రూ.10 లక్షల నిధులతో నూతన మహిళా సమాఖ్య భవనానికి జిల్లా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ జిల్లెల్ల రాములు, సర్పంచ్ కొమ్ముగోని రాజేశ్వరి రవి గౌడ్, ఉపసర్పంచ్ ఎముక రవి ఆధ్వర్యంలో భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తామన్నారు. గ్రామాభివృద్ధికి ఎమ్మెల్యే సహకారంతో ప్రత్యేక నిధులు కేటాయించి గ్రామానికి కావాల్సిన అన్ని సదుపాయాలను కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకట్రాములు, ఏఈ షబ్బీర్, పంచాయతీ సెక్రెటరీ తిరుపతి గౌడ్, వార్డు సభ్యులు నాగమణి మహేందర్, మౌనిక, మల్లయ్య, చేన్నమ్మ, జంగయ్య, చిక్కొండ శివమ్మ, ఆంజనేయులు, నరేష్, శ్రీశైలం, నాగరాజ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు అంగన్వాడి టీచర్ లక్ష్మమ్మ, నాపమల్లయ్య, హనుమాన్ దేవాలయం వైస్ చైర్మన్ శ్యాంసుందర్ రెడ్డి, మాజీ కో ఆప్షన్ మెంబర్ బాలు, జంగయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీలో చేరిక యువకులు

**నారాయణపేట, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :** నారాయణపేట మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో 7వ వార్డులో రాజకీయ చైతన్యం మరింత పెరుగుతోంది. ఎన్నికల వేళ ప్రధాన పార్టీల కార్యకలాపాలు వేగవంతమయ్యాయి. ఈ నేపథ్యంలో మంగళవారం 25 మంది యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. 7వ వార్డు అభ్యర్థి భరత్ ఆధ్వర్యంలో ఈ చేరిక కార్యక్రమం జరిగింది. పార్టీలో చేరిన యువకులకు నాయకులు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ శాసనసభ్యులు, టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు యస్. రాజేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. 7వ వార్డులో భరత్, 8వ వార్డులో అమ్మపల్లి శిరీష చెన్నారెడ్డిలకు మద్దతు ఇవ్వాలని కోరారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలే బీఆర్ఎస్ పార్టీ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. యువత రాజకీయాల్లో చురుకుగా పాల్గొనడం మంచి పరిణామమని అభిప్రాయపడ్డారు. పార్టీ బలోపేతానికి యువత కీలక పాత్ర పోషిస్తారని నాయకులు తెలిపారు. ఈ చేరికలతో వార్డులో బీఆర్ఎస్ పార్టీకి మరింత బలం చేకూరుతుందని అన్నారు. కార్యక్రమంలో జనగామ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే శ్రీ ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి పాల్గొన్నారు. అలాగే బీఆర్ఎస్ నాయకులు సుదర్శన్ రెడ్డి, విజయసాగర్, మాజీ ఎంపీపీ అమ్మకోల శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

# ప్రత్యేక రాష్ట్రమును తెచ్చిన ఘనత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుదే

**భారీ ర్యాలీ నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు**

**ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల ఇంఛార్జి పల్లె రవి**

**దేవరకద్ర, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:** దేవరకద్ర మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దేవరకద్ర నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల ఇంచార్జ్ పల్లె రవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవరకద్ర మున్సిపాలిటీలో భారీ ర్యాలీగా నిర్వహించి, 12 వార్డులలో అభ్యర్థుల గెలుపు కోసం ఓటర్లను కలిసి అభిమానుల ఇళ్లకు వెళ్లారు. దేవరకద్ర మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి కాటం అనితమ్మకు మద్దతుగా కారు గుర్తుకు ఓటు వేసి, భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రమును తెచ్చిన ఘనత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుకే దక్కుతుందని, తమ విజయాన్ని ఎవరు ఆపలేరని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రమంతా ఇంటింటికి తాగునీరు అందించిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందన్నారు. రైతులు యూరియా కోసం కష్టాలు పడుతుంది ప్రభుత్వానికి కనిపించడం లేదు. కాంగ్రెస్ పాలనలో ప్రాధాన్యతలు ఎలా ఉన్నాయో ప్రజల అర్థం చేసుకోవాలన్నారు. దేవరకద్ర మున్సిపాలిటీలో 12 వార్డులు గెలిపిస్తే అన్ని విధాల వార్డులను అభివృద్ధి చేసి, ఆదర్శ వార్డులుగా తీర్చిదిద్దామన్నారు.12 వార్డులో ఎవరికి ఏ ఇబ్బంది వచ్చినా తాను ముందుండి పరిష్కరించేందుకు ప్రయత్నిస్తానని అన్నారు. బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించి కేసీఆర్ మద్దతు పలుకాలని వారు కోరారు. ఏదేమైనా దేవరకద్ర మున్సిపల్ పై బిఆర్ఎస్ జెండా ఎగరవేయడం ఖాయమని దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర మున్సిపల్ బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థులు, మండల నాయకులు జెట్టి నరసింహారెడ్డి, కర్ణం రాజు, శ్రీకాంత్ యాదవ్, దొబ్బలి ఆంజనేయులు, మున్నూరు బాలరాజు, చర్మారెడ్డి, యుగంధర్ రెడ్డి, గౌస్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు



ర్యాలీలో పాల్గొని మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి

## ఆత్మకూర్ నేతలపై పిసిసి అధ్యక్షుడికి ఫిర్యాదు

**ఆత్మకూర్ ఫిబ్రవరి 4, ప్రభాతవార్త;** మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని ఒకటో వార్డు రాష్ట్ర ఎన్నికల సంఘం జనరల్ స్థానంగా కేటాయింపు చేయడంతో ఆత్మకూరు నిధులు మాత్రం జనరల్ అభ్యర్థికి కాకుండా బీసీ అభ్యర్థికి టికెట్ ఇప్పించి జనరల్ అభ్యర్థులకు తీరని అన్యాయం చేశారంటూ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన నవీన్ కుమార్ రెడ్డి రాష్ట్ర పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ కొడుకు ఆత్మకు నేతలపై ఫిర్యాదు చేసినట్లుగా తెలిసింది. గడచిన 15 రోజులుగా గ్రామంలో ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని ఒకటో వార్డు అభ్యర్థిగా తాను నామినేషన్ దాఖలు చేసి పార్టీ గెలుపుకు విస్తృతంగా ప్రచారం నిర్వహించుకోవడమే కాకుండా గెలుపు దిశగా పయనిస్తున్న తరుణంలో బీఫామ్ జనరల్ అభ్యర్థిగా కాకుండా ఆత్మకూరు నేతల ఒత్తిడితో బీసీ అభ్యర్థి కేటాయించడంతో ఖానాపూర్ స్థానాన్ని కాంగ్రెస్ పార్టీ కోల్పోవాల్సి వచ్చిందంటూ రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను కలిసి ఫిర్యాదు చేయడంతో తీవ్ర కళకళ రేగింది. ఇప్పటికే పట్టణంలోని రెండు వార్డులకు సంబంధించి టీఆర్ఎస్, బీజేపీ పార్టీల నుండి వలస వచ్చిన నేతలకు టికెట్లు కేటాయించడమే కాకుండా పట్టణంలోని ఒకటో వార్డుకు సైతం కేవలం వారం రోజుల కిందట బిజెపి నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన వ్యక్తికి ఆత్మకూరు నేతల సూచనతో రాష్ట్ర మంత్రివర్యులు వాకిలి శ్రీహరి సైతం బి ఫామ్ అందజేయడంతో అగ్రవర్ణాలకు టికెట్ దక్కకుండా చేయడం ఎంతవరకు సమంజసం అంటూ పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తో వాపోయినట్లుగా తెలిసింది. ఆత్మకూరు మున్సిపాలిటీపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసేందుకు రాష్ట్ర మంత్రివర్యుల ఆదేశాల మేరకే తాను హైదరాబాదులో నివాసం కొనసాగిస్తున్నప్పటికీ గ్రామాభివృద్ధి కోసం కలిసికట్టుగా పనిచేసే విధంగా గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ కొత్త, పాత తేడా లేకుండా అందరిని కలుపుకుని నామినేషన్ వేసి బీఫామ్ అందుతున్న తరుణంలో తనకు కాకుండా మరో అభ్యర్థి కేటాయించడం పట్ల విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని పిసిసి అధ్యక్షుడు ఫిర్యాదు చేయడం విశేషం.

## అభివృద్ధి కొనసాగాలంటే కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి

**ఆత్మకూరు ఫిబ్రవరి 4, ప్రభాతవార్త;** మక్తల్ నియోజకవర్గంలోని ఉమ్మడి ఆత్మకూరు మండలంలో నిరంతరంగా అభివృద్ధి కొనసాగించాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి ఆశీర్వదించాలని ఆత్మకూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ రహమతుల్లా విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే అమరచింత నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా ఆత్మకూర్ మూడు ముక్కలుగా ఏర్పడి తీవ్ర నష్టపోయిన నేపథ్యంలో మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు రాష్ట్ర పాడి పరిశ్రమ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు వాకిటి శ్రీహరి గడచిన రెండు సంవత్సరాలుగా వందలాది కోట్ల నిధులు వెచ్చించి ఆత్మకూర్ అమరచింత పట్టణాలలో అభివృద్ధి పనులు నిరాకాటంగా కొనసాగిస్తున్నారని ఆయన గుర్తు చేశారు. ఆత్మకూర్ గద్వాల్ రహదారిని కలుపుతూ కృష్ణా నదిలో నూతన భృతి నిర్మాణం కోసం 123 కోట్ల నిధులు వెచ్చించడమే కాకుండా అమరచింత, ఆత్మకూరు మున్సిపాలిటీ పట్టణాలకు ప్రత్యేకంగా 30 కోట్ల నిధులు వెచ్చించి అభివృద్ధి పనులు ఉమ్మరంగా కొనసాగుతున్నాయని గడచిన పది సంవత్సరాల కాలంలో పాలకుల నిర్లక్ష్యం మూలంగా రెండు మున్సిపాలిటీల ప్రజలు తీవ్రంగా నష్టపోయిన విషయాన్ని కూడా గుర్తు చేసుకోవాలని ఆయన ఈ సందర్భంగా ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. గడచిన రెండు రోజులుగా ఆత్మకూరు పట్టణంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రహమతుల్లా, మక్తల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ నాయకులు తులసిరాజు యాదవ్, పట్టణ పార్టీ అధ్యక్షులు నలగొండ శ్రీనివాసులు, ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరమేశ్వర, తదితరులు విస్తృతంగా పర్యటిస్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. అభివృద్ధి నిరాఘాతంగా కొనసాగేందుకు ఆత్మకూరు పట్టణ ప్రజలు విజ్ఞతతో ఆలోచించి ఓటు వేయాలని ప్రతిపక్ష పార్టీలకు చెందిన నాయకులు అభివృద్ధికి సహకరించకపోగా అడ్డు తగలడం ఎంతవరకు సమంజసమో ప్రజలు ఆలోచించాలని వారు విజ్ఞప్తి చేశారు.



ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మార్కెట్ కమిటీ చైర్మన్ రహమతుల్లా

## ప్రజలందరికీ సమాన అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ ధ్యేయం

**గద్వాల ఫిబ్రవరి4,ప్రభాతవార్త:** సమాజంలోని అన్ని వర్గాల ప్రజలందరికీ సమాన అవకాశాలు కల్పించడమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ తెలిపారు. తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం ఐడిఓసి సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. దేశానికి స్వాతంత్రం రాకముందు మన సమాజంలో అంటరానితనం వంటి పలు సామాజిక రుగ్మతలు ఎక్కువగా ఉండేవని, ఎంతోమంది సంఘ సంస్కర్తల కృషి ఫలితంగా అస్పృశ్యతను, ఇతర రుగ్మతలను రూపుమాపడం జరిగిందన్నారు. ఆనాటి మహనీయులను ఆదర్శంగా తీసుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గతేడాది నుంచి ఏటా ఫిబ్రవరి 4న సామాజిక న్యాయ దినోత్సవాన్ని నిర్వహించడం జరుగుతోందన్నారు. మనుషులంతా ఒక్కటే, కలిసిమెలిసి జీవించాలన్న సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఈ దినోత్సవం దోహదపడుతుందని పేర్కొన్నారు. మనం ఏ హోదాలో ఉన్నప్పటికీ మన దగ్గరకు వివిధ పనుల నిమిత్తం వచ్చే పౌరులకు మన పరిధిలో అవసరమైన సేవలు అందించేందుకు ఎల్లవేళలా సిద్ధంగా ఉండాలని ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు పిలుపునిచ్చారు. అనంతరం సామాజిక న్యాయ దినోత్సవం ప్రతిజ్ఞను చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, జెడ్పి డిప్యూటీ సీఈవో నాగేంద్రం, రమేష్ బాబు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




ప్రతిజ్ఞ చేస్తున్న కలెక్టర్ సంతోష్, అధికారులు

## టికెట్ల కేటాయింపుపై మండిపడ్డ సరిత తిరుపతయ్య

**గద్వాల ఫిబ్రవరి4,ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీనీ నమ్ముకుని పనిచేస్తున్న లీడర్లకు టిక్కెట్లు ఇవ్వలేదని మాజీ జెడ్పీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గఇంచార్జ్ సరిత తిరుపతయ్య మండిపడ్డారు. బుధవారం ఏర్పాటుచేసిన విలేకర్లసమావేశంలో ఆమె మాట్లాడుతు... గద్వాలమున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థుల టిక్కెట్ల కేటాయింపులో గద్వాలలో రాజకీయం నడుస్తుందా, లేక రాజకీయ ముసుగులో వ్యభిచారం నడుస్తుందా అని సంచలన వాఖ్యలు చేశారు. తాను పూర్తిగా కాంగ్రెస్ పార్టీ లైన్‌కు కట్టుబడి పనిచేస్తున్నానని, పార్టీపై తనకు పూర్తి నమ్మకం ఉందని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఒకే విధమైన రాజకీయ పరిస్థితులు ఉన్నప్పటికీ గద్వాలలో మాత్రం రాజకీయవ్యభిచారం నడుస్తోందని తీవ్రంగా విమర్శించారు. కాంగ్రెస్ అగ్రనాయకులు రాహుల్ గాంధీ, రాష్ట్ర పార్టీ ఇన్ చార్జి మీనాక్షినటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, జిల్లా ఇన్ చార్జి మంత్రి దామోదర్ రాజ నర్సింహా, మంత్రి వాకిటి శ్రీహరి, ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్‌లు కలిసి బీ ఫారం విషయం పై ఇరువురికి బి ఫారం లు ఇవ్వాలని నిర్ణయించారనీఅన్నారు. ఈ ప్రాంతంలోని కొందరు స్వార్థ రాజకీయ నాయకులు కాంగ్రెస్ అధిష్టాన నాయకుల నిర్ణయాన్ని తుంగలో తొక్కి అక్రమార్గన బీ ఫారం ల విషయంలో మోసం చేశారని ఆమె ఆరోపించారు. తనపై ఆశలు పెట్టుకున్న నిజమైన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను తప్పకుండా గెలిపించుకుంటానని ఆమె హామీ ఇచ్చారు. బహుజన బిడ్డను అణగదొక్కేందుకు కొందరు కుట్రలు పన్నిన శక్తులపై రాష్ట్ర కాంగ్రెస్ నాయకత్వానికి త్వరలోనే ఫిర్యాదు చేయనున్నట్లు ఆమె తెలిపారు. ఒక్కో సారి ఒకరకంగా మాట మార్చే గద్వాల ఎమ్మెల్యే ఏ పార్టీకి చెందినవారో నేటికీ ప్రజలకు తెలియని పరిస్థితి నెలకొందని విమర్శించారు. కష్టకాలంలో పార్టీని ఎవరు కాపాడారో, ఎవరు ద్రోహం చేస్తున్నారో రాష్ట్ర నాయకత్వానికి తెలుసు అన్నారు. నాపై ఎన్ని కుట్రలు చేసిన నాపై ప్రజలకు వున్న నమ్మకాన్ని, అభిమానాన్ని పోగొట్టలేరని, గద్వాల నియోజకవర్గంలో పార్టీనీ బలోపేతం చేయడమే తన లక్ష్యం అని సరిత అన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సరిత తిరుపతయ్య

## మహిమాన్వితం శ్రీరామకొండ క్షేత్రం

**అంబత్రయ పీఠాధిపతులు శ్రీ ఆదిత్య పరాశ్రీ స్వామి**

**కోయిలకొండ ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** శ్రీరాముడు సేద తీరన శ్రీరామకొండ మహిమాన్వితమై క్షేత్రం అని అంబాత్రయ పీఠాధిపతులు డాక్టర్ శ్రీ ఆదిత్య పరాశ్రీ స్వామి తెలిపారు. బుధవారం కోయిలకొండ మండల కేంద్రంలోని శ్రీ రామకొండను సందర్శించి స్వయం భూ రామపాదానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఏసందర్భంగా శ్రీ రామకొండలోని మహిమాన్వితం అయిన కోనేరు.ఇతరప్రాంతాలను పరిశీలించారు.శ్రీ రామకొండ దేవాలయం అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేయాలని సూచించారు. స్వామికి శ్రీ రామకొండ అర్చకులు , కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి శ్రీరామకొండ స్వామి శేష వస్త్రంచే స్వామిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు రాఘవేంద్రరావు కమిటీ సభ్యులు వెంకట్ నారాయణ,రాములు,లక్ష్మయ్య ,నాగేష్, రమేష్, రాజు చారి నరేష్,రాములు తదితరులు పాల్గొన్నారు.



శ్రీరామకొండ క్షేత్రం దర్శించుకున్న అంబత్రయ పీఠాధిపతులు

## గురుకుల పాఠశాలను సందర్శించిన గ్రూప్1 శిక్షణ అధికారులు

**బిజినేపల్లి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన టీజీ ఎస్‌పిఎస్ గ్రూప్1 సాధించిన కొత్త అధికారులకు శిక్షణలో భాగంగా బిజినపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను సందర్శించారు. ఉదయం వచ్చిన గ్రూప్ 1 అధికారులు,విద్యార్థులతో పాటు ప్రార్థనలో పాల్గొన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ సుమతి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల పనితీరును వివరించారు. శిక్షణలో భాగంగా 2 రోజులు పాఠశాలలో విద్యార్థులతో పాటు బసచేయనున్నట్లు అధికారులు వివరించారు. పాఠశాలలో ఉన్న పరిస్థితులను, విద్యార్థులకు ప్రభుత్వం ఎలాంటి సదుపాయాలు ఇస్తుందో తెలుసుకోనున్నారు. మధ్యాహ్నం విద్యార్థులతో పాటు గ్రూప్ 1 అధికారులు భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పాతమొల్గరలో హైమాస్ట్ లైట్లను ప్రారంభించిన ఎమ్మెల్యే జిఎంఆర్

**భూత్పూర్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :** భూత్పూర్ మండలం పాతమొల్గర గ్రామంలో దేవరకద్ర ఎమ్మెల్యే గవినోళ్ల మధుసూదన్‌రెడ్డి (జిఎంఆర్) బుధవారం హైమాస్ట్ లైట్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మందడి నర్సింహా రెడ్డి, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రేకులపాటి భూపతిరెడ్డి ఇతర నాయకులు పాల్గొన్నారు.

## మద్యం సేవించిన వ్యక్తికి జైలు శిక్ష

**వెల్దండ, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:** వెల్దండ మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై పోలీస్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విధులలో భాగంగా వాహనాలు తనిఖీ చేయుచుండగా,మండలంలోని కుప్పగండ్ల గ్రామానికి చెందిన గోరటి శివ 27 సంవత్సరాలు, అను వ్యక్తి మద్యం సేవించి వాహనం నడుపుతూ రాగా అతనిని పరీక్షించగా అతను డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలో దొరికారు. అట్టి వ్యక్తిని బుధవారం కల్వకుర్తి కోర్టు నందు ప్రవేశపెట్టగా జడ్జి జాడ కావ్య అతనికి 2 రోజులు సాధారణ జైలు శిక్షతో పాటు రూ.600లు జరిమానా విధించినారని ఎస్ఐ కురుమూర్తి తెలిపారు.

## గద్వాల అభివృద్ధికి ఎమ్మెల్యే బలపరిచిన అభ్యర్థులను గెలిపించండి

**గద్వాల ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** గద్వాల పట్టణ అభివృద్ధి చెందాలంటే ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి బలపరిచిన అభ్యర్థులను గెలిచిండని ఎమ్మెల్యే తనయుడు సాయి సాకేత్ రెడ్డి అన్నారు.బుధవారం పట్టణంలోని నది అగ్రహారం, వెంకంపేట మున్సిపాలిటీ ఎన్నికలలో భాగంగా 1వ వార్డు అభ్యర్థి డి మన్యంకు మద్దతుగా సాకేత్ రెడ్డి ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ అభివృద్ధికోసం ఎమ్మెల్యే నిరంతర కృషి చేస్తున్నాడని, ప్రతి వార్డ్‌లో సిసిరోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలు పూర్తి చేయడం జరిగిందన్నారు. 1వ వార్డులో వున్న సమస్యలను అన్నింటినీ పరిష్కరించుకోవాలంటే మన్యం ను గెలిపించాలన్నారు. భవిష్యత్తులో గద్వాల ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేసుకోవాలంటే ఎమ్మెల్యే బలపరిచిన అభ్యర్థుల గెలుపు చాలా అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, జిల్లా సీనియర్ నాయకులు రమేష్ నాయుడు, నాయకులు ఆంజనేయులు, సవారన్న, యువ నాయకులు నవీన్ రెడ్డి,పురుషోత్తం రెడ్డి, వెంకటేష్, మల్లేష్ గౌడ్, తిమ్మప్ప, తదితరులు పాల్గొన్నారు.

## నేడు దేవరకద్రకు ఎమ్మెల్యే రాక

**దేవరకద్ర, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:** నేడు దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి దేవరకద్ర మండల కేంద్రానికి విచ్చేయుచున్నారని దేవరకద్ర మండల అధ్యక్షులు అంజిల్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా దేవరకద్ర మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉదయం 6:30 గంటలకు రైల్వే స్టేషన్ సమీపంలోని ఆంజనేయ స్వామి గుడి దగ్గర నుండి మున్సిపల్ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభిస్తారని మండల అధ్యక్షులు అంజిల్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ సర్పంచులు కార్యకర్తలు, ముఖ్య నాయకులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, ప్రతి ఒక్కరు దేవరకద్రంలోని రైల్వే స్టేషన్ దగ్గర ఆంజనేయస్వామి గుడి దగ్గర హాజరు కాగలరని మండల అధ్యక్షులు కోరారు.

## మృతుని కుటుంబానికి ఆర్థికసపాయం



**ఉప్పునుంతల, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :** పట్టణానికి చెందిన పతంగి రాజేందర్ ( పేయింటర్ ) ఇటీవల మృతి చెందడంతో బుధవారం పెయింటర్ అసోసియేషన్ అచ్చంపేట వారు మృతుని కుటుంబానికి రూ. 32 వేల ఆర్థిక సహాయం,50 కేజిల బియ్యాన్ని మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆర్థిక సహాయం అందజేసిన వారిలో పెయింటర్ అసోసియేషన్ అచ్చంపేట సభ్యులు పాండు,మధు, శ్రీను,సాయి బాబు, కృష్ణ కాంత్,పరమేశ్,శివ కుమార్, విష్ణు, వెంకటేష్, కృష్ణ,నీరంజన్,రాజు, తిరుపతి లు పాల్గొన్నారు.

## అఖిలభారత జాతీయ సమ్మెను విజయవంతం చేద్దాం



సమ్మె నోటీసు అందజేస్తున్న దృశ్యం

**నారాయణపేట, ఫిబ్రవరి4 ప్రభాతవార్త:** ఎంపీడీవోకు సమ్మె నోటీసు అందజేసిన ఉపాధి హామీ క్షేత్ర సహాయకులు పేట ఉద్యోగి-కార్మికుల హక్కులను దెబ్బతీస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలకు నిరసనగా ఫిబ్రవరి 12న జరగనున్న అఖిలభారత సార్వత్రిక సమ్మెలో పాల్గొననున్నట్లు ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయకులు తెలిపారు. ఈ మేరకు పేట మండల ఎంపీడీవో సుదర్శన్‌కు సమ్మె నోటీసును అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి బలరాం మాట్లాడుతూ కార్మిక చట్టాలను యజమానులకు అనుకూలంగా మార్చడంకార్మికులపై భారమవుతుందని విమర్శించారు. స్వాతంత్ర్యానంతరం సాధించుకున్నకార్మిక హక్కులను బలహీనపరిచే విధంగా నాలుగు లేబర్ కోడ్‌ల అమలు జరుగుతోందన్నారు. ఇది కార్మికులను అసురక్షిత పరిస్థితుల్లోకి నెడుతుందనిఆందోళన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయకుల సంఘం రాష్ట్ర నాయకులు కాశీనాథ్ మాట్లాడుతూ పథకాన్ని బలహీనపరిచే చర్యలు ఆపాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ జిల్లా నాయకులు నరహరి మాట్లాడుతూ విద్యుత్ సవరణ బిల్లును వెనక్కి తీసుకోవాలని కోరారు. క్షేత్రసహాయకుల వేతనాలను రూ. 26 వేలుగా పెంచాలని డిమాండ్ చేశారు. క్షేత్ర సహాయకులకు నష్టం కలిగించే సర్క్యులర్ నెం. 4779నురద్దు చేయాలని విజ్ఞప్తిచేశారు. సమ్మెను విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో క్షేత్ర సహాయకులు చన్నప్ప, ప్రసాద్, శివకుమార్, రేణుక, భాగ్యమ్మ, అరుంధతి, కంతు బాలకిష్టప్ప, రఘుపతి, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## భూత్పూర్ మున్సిపాలిటీలో ఎన్నికల అవగాహన సదస్సు



**భూత్పూర్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :** భూత్పూర్ మున్సిపాలిటీ లోని పది వార్డుల కౌన్సిలర్ల పదవులకు పోటీ చేస్తున్న వివిధ పార్టీలకు చెందిన అభ్యర్థుల ఎన్నికల వ్యయ పరిమితి, ఎన్నికల్లో ప్రచార నిమిత్తం చేసే ఖర్చుల వివరాలు ఏ విధంగా నమోదు చేయాలో, పోటీలో ఉన్న అభ్యర్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సదస్సుకు జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకుడు శ్రీనివాస్ బాబు హాజరై కౌన్సిలర్ అభ్యర్థులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ని కలలో పోటీ చేస్తున్న అభ్యర్థులకు ఎన్నికల ఖర్చు నిర్వహణకు సంబంధించిన రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఇచ్చిన సూచనలు తెలిపారు. ఈ నెల తేదీ 5 తేదీ 7, 9 వ తేదీలలో వ్యయం చేసే సమయంలో వ్యయాలకు సంబంధించిన ఓచర్లు, బిల్లులు తీసుకోవాలని, వాటిని రిజిస్టర్ల తనిఖీ సమయంలో అభ్యర్థి గాని అతని ఏజెంట్‌గాని హాజరై వారి రిజిస్టర్‌లు సంబంధిత అధికారులచే వెరిఫై చేయించుకోవాలని సూచించారు. ఎన్నికల ప్రచారఖర్చుల కోసం ప్రత్యేకంగా తెరిచిన బ్యాంకు ఖాతా ద్వారా మాత్రమే అన్ని లావాదేవీలు నిర్వహించడం. ఎన్నికల ఖర్చులన్నింటినీ అభ్యర్థి ఎన్నికల ప్రయోజ నం కోసం తెరిచిన బ్యాంకు ఖాతా నుండి చెల్లించాలి అన్నారు. అంతే కాకుండా కార్యక్రమంలో పాల్గొన్న రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ మాట్లాడుతూ జిల్లా ఎన్నికల అథారిటీ ఎన్నికలు నిష్పక్షపాతంగా నిర్వహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా వ్యయ పరిశీలన నోడల్ అధికారి కె. టైటస్ పాల్ మాట్లాడుతూ ఎన్నికలఫలితాలు ప్రకటించిన 45రోజుల లోపు ఎన్నికల లో పోటీచేసిన ప్రతి అభ్యర్థి విధిగా తాము నిర్వహించిన ఎన్నికల ఖర్చుల వివరాలనుసంభందించిన మునిసిపల్ కమిషనర్‌లకు సమర్పించాలని సూచించారు. లేని పక్షంలో మున్సిపల్ చట్ట ప్రకారం, ఎన్నికల నిబంధనల మేరకు తగు చర్య తీసుకోబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నోడల్ టీం సభ్యులు జగన్ మోహన్‌రెడ్డి, మనసుర్, నంద కిశోర్ అసిస్టెంట్ వ్యయ పరిశీలకులు పాల్గొన్నారు.

## గిరిజన గురుకుల పాఠశాలను సందర్శించిన గ్రూప్-1 ట్రైనీ ఆఫీసర్ల బృందం



ట్రైనీ గ్రూప్-1 అధికారులతో పాఠశాల ప్రిన్సిపాల్, సిబ్బంది

**కల్వకుర్తి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :** ఫిబ్రవరి 2 నుండి 4వరకు 3 రోజుల పాటు గ్రూప్-1 ట్రైనీ అధికారులు స్థానిక గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల మరియు కళాశాలను సందర్శించారు. మొదటి రోజు ఉదయం 7.00 లకు గ్రూప్-1 ట్రైనీ అధికారులకు ప్రిన్సిపాల్ పి. స్వరూప సాదర స్వాగతం పలికారు. తరువాత అధికారుల బృందం పాఠశాల ప్రాంగణంలో లోతుగా నిమగ్నమై, అన్ని తరగతి గదులను సందర్శించి, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులతో సంభాషించారు. వారు అంతర్ దృష్టితోకూడిన సెషన్‌లను నిర్వహించి విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. మరియు ఉన్నత స్థాయి కెరీర్‌ల కోసం విద్యార్థులను ప్రేరేపించారు. సాయంత్రం ప్రిన్సిపాల్ మరియు సిబ్బందిచే అధికారిక సన్మానం నిర్వహించారు. తరువాత మా విద్యార్థులు ప్రదర్శించినస్ఫూర్తిదాయకమైన ప్రసంగాలుమరియు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ప్రోత్సాహానికి చిహ్నంగా, అధికారులు అన్ని తరగతులకు బహుమతులు పంపిణీ చేశారు. గ్రూప్ 1 ట్రైనీ అధికారులు 2 రాత్రులు ఇక్కడే బసచేసి ప్రతివిషయాన్ని క్షుణ్ణంగా పరిశీలించి విద్యార్థులను మరియు పాఠశాల కళాశాల సిబ్బందినిప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పి. స్వరూప, సీనియర్ వైస్ ప్రిన్సిపాల్ టి. ప్రీతి, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ పి. విజయ, పి.డి. నిర్మల, పిఈటీ పి. అనిత మరియు టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి

**రన్నర్, విన్నర్‌లకు బహుమతులు అందజేసిన నాయకులు**

**విజయవంతంగా ముగిసిన సీఎం కప్ క్రీడలు**

**రాజాపూర్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:** విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలని, తద్వారా మానసికంగా, ఆరోగ్యంగా ధృడంగా ఉంటారని రాజాపూర్ గ్రామ సర్పంచ్ కావలి రామక కృష్ణ, ఏఎంసీ వైస్ చైర్మన్ జవాజి శేఖర్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దుష్యంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. బుధవారం ఈ మేరకు మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో జరిగిన సీఎం కప్ ముగింపు టోర్నమెంటుకు వారు హాజరై మాట్లాడారు. విద్యార్థులకు విద్యాదశఎంతో కీలకమైందని, భవిష్యత్తులో క్రీడాకారునిగా రాణించాలన్నా ఉన్నతమైన ఉద్యోగం సాధించాలన్నా ఇప్పటి నుండే క్లారిటీ ఉండాలని సూచించారు. సీఎం కప్ టోర్నమెంట్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ శుభాకాంక్షలు తెలిపారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, గెలిచినా ఓడినా ఆడిన ప్రతివారు గెలిచినట్టేనని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సుధాకర్, వివిధ పార్టీల నాయకులు, విద్యార్థులు, క్రీడాకారులు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఖర్చుల లెక్క పక్కాగా ఉండాలి

■ జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకుడు శ్రీనివాస్ బాబు

■ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు అవగాహన సదస్సు



అవగాహన కల్పిస్తున్న అధికారులు

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి4 ప్రభాతవార్త:** మహబూబ్ నగర్ జిల్లాలోని మహబూబ్‌నగర్ మునిసిపల్ కార్పొరేషన్, భూత్పూర్, దేవరకద్ర మున్సిపాలిటీలకు జరుగనున్న రెండవ సాధారణ ఎన్నికలు 2026 ఎన్నికల్లో వార్డ్ మెంబెర్స్ గా/కార్పొరేటర్‌గా పోటీ చేయు అభ్యర్థులు ఎన్నికల వ్యయ పరిమితి, ఎన్నికల్లో ప్రచార నిమిత్తం చేసే ఖర్చుల వివరాలు ఏ విధంగా నమోదు చేయాలో పోటీలో ఉన్న అభ్యర్థులకు మహబూబ్ నగర్ కార్పొరేషన్ కు సంబంధించి అంబేద్కర్ కళాభవన్ లో, భూత్పూర్‌కు సంబంధించి భూత్పూర్ మున్సిపాలిటీలో, దేవరకద్రకు సంబంధించి ఎంపిడిఓ కార్యాలయంలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసారు. ఈ సదస్సుకు జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకుడు శ్రీనివాస్‌బాబు హాజరై అభ్యర్థులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థులకు ఎన్నికల ఖర్చు నిర్వహణకు సంబంధించిన రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఇచ్చిన సూచనలు తెలిపారు. ఈ నెల తేదీ 5తేదీ 7,9వ తేదీలలో వ్యయం చేయు సమయంలో వ్యయాలకు సంబంధించిన వౌచర్లు, బిల్లులు తీసుకొనవలెను మరియు వాటినిరిజిస్టర్ల తనిఖీ సమయంలో అభ్యర్థి గాని అతని ఏజెంట్ గాని హాజరై వారి రిజిస్టర్‌లు సంబంధిత అధికారులచే వెరిఫై చేయించుకొనవలెను. ఎన్నికల ప్రచార ఖర్చుల కోసం ప్రత్యేకంగా తెరిచిన బ్యాంకు ఖాతా ద్వారా మాత్రమే అన్ని లావాదేవీలు నిర్వహించడం, ఎన్నికల ఖర్చులన్నింటినీ అభ్యర్థి ఎన్నికల ప్రయోజనం కోసం తెరిచిన బ్యాంకు ఖాతా నుండి చెల్లించాలి అన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ మాట్లాడుతూ జిల్లా ఎన్నికల అథారిటీ ఎన్నికలు నిస్పక్ష పాతంగా నిర్వహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా వ్యయ పరిశీలననోడల్ అధికారి కె. టైటస్ పాల్ మాట్లాడుతూ ఎన్నికల ఫలితాలు ప్రకటించిన 45 రోజుల లోపు ఎన్నికల లో పోటీచేసిన ప్రతి అభ్యర్థి విధిగా తామునిర్వహించిన ఎన్నికల ఖర్చుల వివరాలను సంబందించిన మునిసిపల్ కమిషనర్ లకు సమర్పించాలి లేనిచో మున్సిపల్ చట్ట ప్రకారం, ఎన్నికల నిబంధనల మేరకు తగు చర్య తీసుకొనబడును అని తెలిపారు. కార్యక్రమంలో నోడల్ టీం సభ్యులు జగన్ మోహన్ రెడ్డి, మన్సుర్, నందకిశోర్, అసిస్టెంట్ వ్యయ పరిశీలకులు పాల్గొన్నారు.

# టీజీఐపాస్ ద్వారా పరిశ్రమల స్థాపనకు అనుమతులు



మాట్లాడుతున్న జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను

**నారాయణ పేట, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:** టీజీఐ పాస్ విధానం ద్వారా పరిశ్రమల స్థాపనకు నిబంధనల ప్రకారం అనుమతులు జారీ చేయాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను తెలిపారు. వీసీ హాల్‌లో జిల్లా పెట్టుబడుల ప్రోత్సాహక కమిటీ సమావేశాన్ని ఆయన నిర్వహించారు. సమావేశంలో టీజీఐపాస్ కింద పరిశ్రమల స్థాపనకు వచ్చిన దరఖాస్తులను సమీక్షించారు. వివిధ శాఖల వద్ద పెండింగ్‌లో ఉన్న అనుమతులను త్వరితగతిన పరిశీలించి మంజూరు చేయాలని అధికారులకు సూచించారు. పరిశ్రమల స్థాపనతో జిల్లాలో ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ఆయన పేర్కొన్నారు. టీప్రైడ్ పథకం కింద ఎస్సీ, ఎస్టీ, వికలాంగుల కేటగిరీలకు చెందిన అభ్యర్థులకు ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. 50 పరిశ్రమల కోసం దరఖాస్తులు అందగా, 36 యూనిట్లకు సబ్సిడీలు మంజూరు చేసినట్లు వెల్లడించారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం అందుతుందని చెప్పారు. అదేవిధంగా జిల్లా కమిటీ డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్‌పై సమీక్ష సమావేశం కూడా నిర్వహించారు. ప్రైవేట్ రంగంలో ఉద్యోగాల కల్పనలో నిరుద్యోగులకు డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ ఆఫ్ తెలంగాణ ఉపయోగకరమని తెలిపారు. యువతకు నిరంతర ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. పరిశ్రమలు, వాణిజ్య శాఖ ఆధ్వర్యంలో ఈ డిజిటల్ వ్యవస్థను రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువచ్చిం దన్నారు జిల్లాలోని ఐటీఐ, ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో ఉత్తీర్ణులైన విద్యార్థుల వివరాలు డిజిటల్ ఎక్స్చేంజ్‌లో నమోదు అయ్యేలా చూడాలని ఆదేశించారు. ఈ యాప్‌పై విస్తృత అవగాహన కల్పించి యువతను నమోదు చేయించాలని అధికారులకు సూచించారు. సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ మహిళా శక్తి భవనానికి భూమి పూజ



ఇందిరా మహిళా శక్తి భవన్ నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న దృశ్యం

**వెల్దండ, ఫిబ్రవరి4 ప్రభాతవార్త:** వెల్దండ మండల కేంద్రంలోని 7 వార్డులలో రూ.10 లక్షల రూపాయలతో చేపడుతున్న ఇందిరమ్మ మహిళాశక్తి భవన్ నిర్మాణానికి గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. అదేవిధంగా ఆరు లక్షల రూపాయలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ప్రారంభించి సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ మాట్లాడుతూ అన్ని రంగాలలో అభివృద్ధి పరుస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ యన్నం భూపతిరెడ్డి, ఉప సర్పంచ్ ఎర్ర శీను ముదిరాజ్, గోసుల కొండయ్య, గుద్దటి కిష్టాలు, మల్లేశ్వరి రంగనాథం, జంగిలి సునీత ఆనంద్, రేవెల్లి మానస రాజు, మారపల్లి శ్రీను, పిల్లి దేవేందర్, కవిత రమేష్, మసిగుండ్ల వెంకటేష్, బాదేపల్లి రమేష్, శిరసనగండ్ల శేఖర్, వాణి పురుషోత్తం చారి, రాఘవేందర్‌రెడ్డి, ఎండిఅమిద్, మట్టనాగేశ్వర్, కృష్ణముదిరాజ్, కాషారపు వెంకటయ్య, పుల్లయ్య, నిరంజన్, రేవల్లిరాజు, గుద్దటినారాయణ, కృపానందం, శేఖర్, మల్లేష్, మట్టభరత్‌గౌడ్, ఈదులపల్లి శ్రీనివాస్, సురేందర్ రెడ్డి, కార్యదర్శి గిరి, గ్రామ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మామిడి రైతులకు అవగాహన సదస్సు



సదస్సులో మాట్లాడుతున్న జిల్లా ఉద్యానవన శాఖ అధికారి విజయభాస్కర్‌రెడ్డి

**వీపనగండ్ల ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** మామిడిలో మంచి దిగుబడులు రావాలి అంటే యజమాని పద్ధతులను పాటించినప్పుడే మామిడి కాయలు నాణ్యత ప్రమాణాలు రావడం జరుగుతుందని కొండ లక్ష్మణ బాపూజీ హైదరాబాదు హార్టికల్చర్ ఉద్యానవనశాఖ శాస్త్రవేత్తలైన షహనాజి డాక్టర్ మాధవిలత తెలిపారు. వీపనగండ్ల మండల కేంద్రంలోని రైతు వేదికలో మామిడి రైతుల అవగాహన సదస్సు బుధవారం నాడు కోరమండల్ ఫర్టిలైజర్ వారి సౌజన్యంతో సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా వనపర్తి జిల్లా ఉద్యానవన శాఖ అధికారి విజయభాస్కర్ రెడ్డి అధ్యక్షత వహించి దీన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వీపనగండ్ల మండలంలో దాదాపు మామిడి సాగు 5500 ఎకరాలలో చేయడం జరుగుతుందని ఇక్కడి రైతులకు తోటలపై అవగాహన అవసరమనేటటువంటి దానితో వారికి విషయాలు తెలియజేసేటట్లు కోసం సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. అదే విధంగా ముఖ్య అతిథులుగా కోరమండల్ అధికారులతో పాటు కొండ లక్ష్మణబాపూజీ ఉద్యానవన యూనివర్సిటీ శాస్త్రవేత్తలు పాల్గొని రైతులకు పలు సూచనలు చేశారు మామిడి తోటలు ఈ సంవత్సరము వట్టిపోవడం జరుగుతుంది అని వారు తెలిపారు. అంతేగాక పూతలలో పుష్పము నుండి కాయ పిండ దశ ఏర్పడే దశలో నల్ల తామర పురుగు ఎక్కువగా పూతలో చేరి దాని యొక్క రసం పీల్చడం వల్ల పూత వట్టిపోవడం జరుగుతుందని వారు తెలిపారు. అంతేగాక పిందే ఏర్పడ్డ దశలో పసుపు కలరు వచ్చి రాలిపోవడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ దశలలో సరైనటువంటిమందులు పిచికారిచేసుకొని మామిడి పిందెలను నిలబెట్టుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో వీపనగండ్ల హార్టికల్చర్ అధికారి కృష్ణయ్య మరియు కోరమండల్ రవికుమార్ హరిప్రియ మట్టి నమూనాలు రైతులు సేకరించినప్పుడే రైతులకు భూమిలో ఉండే పోషక విలువలు తెలుస్తుందని వారు సూచించారు ఫర్టిలైజర్ మామిడి తోటలకు తగు మోతాదులో వేసుకోవాలని దానితోపాటు వేప నూనె చెట్లకు పిచికారి చేయాలని బయోపిటిలైజర్ వాడాలని వారు సూచించారు.

# కానిస్టేబుల్‌ను అభినందించిన జిల్లా ఎస్పీ



కానిస్టేబుల్‌ను అభినందిస్తున్న జిల్లా ఎస్పీ జానకి

**చిన్న చింతకుంట, ఫిబ్రవరి4 ప్రభాతవార్త:** జిల్లాపరిధిలో రోడ్డు భద్రతపై అవగాహనలో భాగంగా ట్రాఫిక్ నియమాలను కట్టుదిట్టంగా పాటిస్తూ విధులుముగించుకుని వెళ్తున్న పోలీస్‌కానిస్టేబుల్‌ను జిల్లా ఎస్పీ డి. జానకి అభినందించారు. బుధవారం సీసీ కుంట పోలీస్ స్టేషన్ పరిధిలో విధులను ముగించుకుని పీసీ-257 యాదయ్య తన ద్విచక్ర వాహనంపై హెల్మెట్ ధరించి ఇంటికి వెళ్తున్న సమయంలో జిల్లా ఎస్పీ దేవరకద్ర పోలీస్ స్టేషన్‌ను సందర్శించి తిరిగి వస్తున్న క్రమంలో మార్గ మధ్యంలో హెల్మెట్ ధరించి ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ వెళ్తున్న కానిస్టేబుల్‌ను గమనించిన జిల్లా ఎస్పీ వాహనాన్ని ఆపి కానిస్టేబులును ప్రశంసించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను తప్పనిసరిగా పాటించాలని ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం, నాలుగు చక్రాల వాహనదారులు సీట్ బెల్ట్ వినియోగించడం వల్ల ప్రాణరక్షణ జరుగుతుందని తెలిపారు. అలాగే ట్రిబుల్ రైడింగ్, రాష్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, రాంగ్ రూట్ డ్రైవింగ్, ఓవర్ స్పీడ్ డ్రైవింగ్ వంటి ప్రమాదకర అలవాట్ల వల్ల జరిగే నష్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ముఖ్యంగా పోలీస్ సిబ్బంది ముందుగా ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ ప్రజలకు ఆదర్శంగా నిలవాలని, అప్పుడే సమాజంలో రోడ్డు భద్రతపై సానుకూల మార్పు వస్తుందన్నారు. ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ విధులు ముగించుకొని ఇంటికి వెళ్తున్న కానిస్టేబుల్‌ను గుర్తించి స్వయంగా ఆపి అభినందించడం ద్వారా, రోడ్డు భద్రతపై పోలీస్ శాఖ నిబద్ధతను జిల్లా ఎస్పీ రుజువు చేశారన్నారు.

# వేసవిలో నీటి సరఫరాపై ముందస్తు కార్యచరణ ప్రణాళిక



గ్రామాల్లో పర్యటిస్తున్న ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు

**శ్రీరంగాపూర్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:** శ్రీరంగాపూర్ మండలంలోని కంబలాపూర్, కంబాలపురంతాండ, తాటిపాముల గ్రామాలలో తిరిగి వేసవి కాలంలో గ్రామాలలో నీటి సమస్య లేకుండా ఉండడం కోసం ముందుగానే గ్రామాలలో పర్యటించి గ్రామాలలో ఉన్న బోర్వెల్స్, చేతి పంపుల, మోటార్ల పనితీరును గుర్తించి ఎక్కడైతే సమస్య ఉందో ముందుగానే సమస్య లేకుండా చేసే విధంగా, ప్రణాళికను తయారు చేయాలని గ్రామ సర్పంచ్లకు తెలియజేయడం జరిగింది. గ్రామాలకు మిషన్‌భగీరథ నీళ్లను అందించే నీటిట్యాంకులను పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఎంటర్ ఏఈ , ఎంపిఓ దేవన్న, వాటర్ లైన్మెన్లు కంబళాపురం గ్రామ సర్పంచ్ పర్వత రెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, ఉప సర్పంచ్ నార్య నాయక్, తాటిపాముల సర్పంచ్ శిరీష మద్దిలేటి, వార్డ్ మెంబర్లు పంచాయతీ కార్యదర్శి ఆంజనేయులు యాదవ్, గ్రామ ప్రజలు తదితరులు కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## హామీల అమలులో విఫలం

(మొదటి పేజీ తరువాయి)

కూలగొడుతున్నకూడా కనీసం కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. సీఎం రేవంత్ రెడ్డికి అహంకారం పెరిగిందని, 90 శాతం మున్సిపాలిటీలను గెలుస్తాను అన్నాడని, బిఆర్ఎస్ ప్రభుత్వం కూడా గతంలో ఇలాగ చెప్పి నామరూపం లేకుండా పోయిందని గుర్తు చేశారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో కారు..సర్కారు.. 16 అని కనీసం ఒక్క సీటు కూడా బిఆర్ఎస్‌కు దక్కలేదన్నారు. మున్సిపాలిటీ ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వం తనసత్తా చాటుతుందని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర బడ్జెట్లో నల్గొండకు మీరు ఏమి ఇచ్చారని అలానే కేంద్ర బడ్జెట్లోకూడా రాష్ట్రాలకు ప్రత్యేకంగా బడ్జెట్లో కేటాయించడం జరగదని నిధులు అత్యధికంగా ఇచ్చి అభివృద్ధికి దోహదం చేస్తుందన్నారు.

### మున్సిపాలిటీలో బిజెపి జెండా ఎగరాలి : ఎంపీ డీకే అరుణ



మాట్లాడుతున్న ఎంపి డికె అరుణ

మున్సిపల్ ఎన్నికలు జరుగుతున్నాయని ప్రజలు బిజెపి వైపు చూస్తున్నారని ఎంపీ డీకే అరుణ అన్నారు. గ్రామాలు పట్టణాలు అనే బేధం లేకుండా అన్ని ప్రాంతాలు సమాంతరంగా అభివృద్ధి చెందినప్పుడే వికాసి భారత లక్ష్యం నెరవేరుతుందని పీఎం నరేంద్ర మోదీ చెప్పారని గుర్తు చేశారు. మున్సిపాలిటీలకు అమృత్ స్కీం ద్వారా గ్రామాలకు 14,15 ఫైనాన్స్ ద్వారా ప్రత్యేక నిధులను సమకూర్చుతుందని స్పష్టం చేశారు. గతపది పన్నెండేళ్ళ నుంచి మున్సిపాలిటీలో జరుగుతున్న అభివృద్ధి అంతా కేంద్ర ప్రభుత్వ నిధులు ద్వారానే జరుగుతుందని తెలిపారు. జిల్లా కేంద్రంతో పాటు ప్రధాన రైల్వే స్టేషన్లను సైతం ఆధునికరించడం జరుగుతుందని ఎయిర్ కోర్టు లకు దీటుగా రైల్వే స్టేషన్లను ఉన్నతంగా తీర్చిదిద్దుతున్నారని తెలిపారు. పాలమూరు మున్సిపాలిటీకి రూ300 కోట్లు అమృత స్కీం ద్వారా ఇవ్వడం జరిగిందని, జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలో కలిపి రూ. 450 కోట్లు ఇవ్వడం జరిగిందని తెలిపారు. పట్టణాలకు గ్రామాలకు అద్భుతంగా రోడ్ల నిర్మాణం జరుగుతుందని అప్పనపల్లి నుంచిచించోలిరోడ్డు వరకు నిర్మించిన నూతన బైపాస్ రోడ్డుకు డిపిఆర్ చేయడం జరిగిందన్నారు. ప్రతి పేదవాడికి ఇల్లుతో పాటు ఉపాధి పని కల్పించాలని లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. పాలమూరు పార్లమెంటు పరిధిలో ఏడు మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఉన్నప్పటికీ ప్రధానిగా నరేంద్ర మోడీని చూడాలని సంకల్పంతో ఎంపీగా నన్ను ఆశీర్వదించాలని అది ఎప్పుడు మర్చిపోను అని ప్రతి ఒక్కరికి మంచి జరిగేలా సహాయ శక్తుల కృషి చేస్తానన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో ప్రతిడివిజన్లో పూర్తిస్థాయిలో మద్దతు తెలియజేసి బిజెపి జెండా ఎగరేంచేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు లక్ష్మణ్, రాష్ట్రఅధ్యక్షుడు రామ్ చందర్రావు, ఎంపీలు డీకే అరుణ, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యురాలు పద్మజా రెడ్డి, బిజెపి జిల్లాఅధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపీ పోతుగంటి రాములు, మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, నాయకులు పోతుగంటి భరత్, సాహితీ రెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అన్నీ పార్టీలకు ఒక్కటే రూల్ ఉండాలి

(మొదటి పేజీ తరువాయి)

తొలగించాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ ఆఫీస్ ముందు బైఠాయించి నిరసన తెలిపారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా జడ్చర్లలో కొత్త సంప్రదాయానికి అధికారులు తెరతీసారని మండిపడ్డారు. భవిష్యత్తు లో అన్ని పార్టీలపట్ల ఇదేరకంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. కక్షపూరితంగా లక్ష్మారెడ్డి పై ప్రజలకు ఉన్న అభిమానాన్ని చూసి ఓర్వలేకే అధికార పార్టీ నాయకులు ఇలాంటి కార్యక్రమాలకి పాల్పడుతున్నారని ఆరోపించారు. ఫ్లెక్సీలు తొలగించినంత మాత్రానప్రజల గుండెల్లో ఆయన అభిమానాన్ని చెరపలేరని స్పష్టం చేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కోడుగల్ యాదయ్య, భూపతి రెడ్డి, పిట్టల మురళి, పాలాభి రామ్మోహన్, ప్రనిల్‌చందర్, కోట్లప్రశాంత్‌రెడ్డి, దేవా, పర్వత్‌రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, శ్రీకాంత్, ఇంతియాజ్‌ఖాన్, మతిన్, కరాటేశీను, పెద్ది వెంకటేష్, నవీన్ చంద్ర, అంజిబాబు, డ్యానిష్ సాయి, బాలు, సాయి పాల్గొన్నారు.

## వృత్తిపరమైన నైపుణ్యాలను నిరంతరం పెంపొందించుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

జిల్లా కలెక్టర్ సూచించారు. పారదర్శకత, నైతిక విలువలను పాటించడం ద్వారా పరిపాల నపై ప్రజల నమ్మకం మరింత బలపడుతుందని కలెక్టర్ తెలిపారు. ప్రజల సమస్యలను శ్రద్ధగా వినడం, సానుకూల దృక్పథంతో పరిష్కారాలు చూపించడం ద్వారాఅధికారుల బాధ్యతలు మరింత సమర్థవంతంగా నిర్వహించగలమన్నారు. శిక్షణ సమయంలో నేర్చుకున్న ప్రతిఅంశాన్ని ప్రామాణికంగా తీసుకొని క్షేత్రస్థాయిలో అమలు చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి లేకుండా సేవలుసులభంగా అందేలా వ్యవస్థలను తీర్చిదిద్దాల్సిన బాధ్యత ప్రతిఅధికారిపై ఉంటుందన్నారు. ప్రజలతో మర్యా దపూర్వకంగా వ్యవహరించడం, బాధ్యతాయుతమైన నిర్ణయాలు తీసు కోవడం ద్వారా అధికారులపై గౌరవం పెరుగుతుందని, అలాంటి అధికా రులు ప్రజల మన్ననలు పొందుతారని పేర్కొన్నారు. పరిపాలన అనేది ఒక్క రోజులో సాధ్యమయ్యేది కాదని, అది అధికారుల నిరంతర కృషి, నైపుణ్యాభివృద్ధి, సేవాభావం కలయికతోనే సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ప్రోగ్రాం డైరెక్టర్ హెచ్ అరుణ్‌కుమార్ మాట్లాడుతూ క్షేత్రస్థాయి పర్యటనలతోనే అధికారుల నైపుణ్యాలు మరింతగా అభివృద్ధి చెందుతాయని ఆ దిశగా ఈ పర్యటనను తమ నైపుణ్య అభివృద్ధికి విజయవంతంగా మలుచు కోవాలని ఆయన సూచించారు. అనంతరం నల్లమల అటవీ ప్రాంతం లోనిసలేశ్వరం అక్కమాం బగృహాలను సందర్శనకు బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అమరేందర్, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఫిరంగి, నాగరాజు అసిస్టెంట్ డైరెక్టర్, గ్రూప్-1 సర్వీస్ అధికారులు 2026 (బ్యాచ్-1) తదితరులు పాల్గొన్నారు.

## జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు అభినందనీయం

**మల్లేష్ గౌడ్‌ను అభినందించిన రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ నటరాజ్**

**రాజాపూర్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:** తన జన్మదినం సందర్భంగా మాజీ ఏఎంసీ డైరెక్టర్, రాయపల్లి గ్రామ నివాసి కిష్టారం మల్లేష్ గౌడ్ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ నటరాజ్ ప్రశంసించారు. బుధవారం మల్లేష్ గౌడ్ జన్మదినాన్ని పురస్కరించుకొని రాయపల్లి గ్రామంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించగా 40మంది రక్తదానం చేసినట్లు తెలిపారు. రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేసినందుకు, పిలవగానే వచ్చి 40 మంది రక్తదానం చేయడం ఎంతో సంతోషంగా ఉందని మల్లేష్‌గౌడ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్మికులకు దుస్తులను అందజేశామని వెల్లడించారు. అలాగే తన జన్మదినం సందర్భంగా మొక్కలు నాటామని, విద్యార్థులకు చాక్లెట్లు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్ రాంరెడ్డి, రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు, పలు పార్టీల నాయకులు, గ్రామ నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## యువత స్వశక్తితో రాణించాలి

**రాజాపూర్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :** యువత తమకు నచ్చిన రంగాల్లో రాణిస్తూ స్వశక్తితో ఎదగాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు కుచర్కల్ గ్రామానికి సుజయ్ చంద్రారెడ్డి సూచించారు. బుధవారం ఈ మేరకు రాజాపూర్ మండల పరిధిలోని కుచ్చరకల్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు వెంకటేష్ నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీనివాసా టీం పాయింట్‌ను ప్రారంభించి అభినందించారు. చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా స్వయం ఉపాధి రంగాలపై దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. కుమ్మరి మల్లేష్, మరికల్ శివలింగం, బోయకృష్ణయ్య, ఎరుకలి కృష్ణయ్య, నర్ర వెంకటేష్, శ్రీను, బోయశ్రీను, కటికె కృష్ణయ్య పాల్గొన్నారు.